

## ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై సంపూర్ణ అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

దరఖాస్తుల విచారణ ప్రక్రియ ప్రారంభించాలి : కలెక్టర్

ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై అధికారులతో సమీక్ష చేసిన కలెక్టర్

2వ పేజీలో...



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 07, డిసెంబర్ 2024 16 పేజీలు




# కొంత మోదం.. మరికొంత.. ఖేదం




ఖమ్మం
బ్యూరో, ప్రభాతవార్త

ఎన్నో ఆశలు.. మరెన్నో ఆకాంక్షలతో సాధించుకున్న తెలంగాణలో తొలి రెండు దఫాలుగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో నిరాశాజనకమైన ఫలితాలు చవిచూసిన కాంగ్రెస్‌కు ముచ్చటగా మూడో సారి జరిగిన ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు. కాలం చక్రం గిర్రున తిరిగింది.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తొలి ఏడాది కాలం పూర్తయింది కూడా. అయితే ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం పరిస్థితి ఎలా ఉన్నా ఉద్యమాల ఖిల్లాగా, కచైతన్యవంతమైన జిల్లాగా ఉమ్మడి ఏపీలోనే ప్రత్యేక చరిత్ర కలిగిన పేరున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజల నుండి మిశ్రమ స్పందన లభిస్తోంది.

2వ పేజీలో...



పూర్తికాని రైతు రుణమాఫీ, జాడలేని రైతు బంధు

ఉచిత బస్సుతో మహిళలకు ఊతం..

ఉచిత విద్యుత్‌తో పేదల గుడిసెకు వెలుగులు

ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ప్రజల నుండి మిశ్రమ స్పందన

### ఇదీ కాంగ్రెస్ తొలి ఏడాది పాలన

తొలి ఏడాది రేవంత్ (కాంగ్రెస్) పాలనలో ముఖ్యంగా రైతులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, పథకాలపై పెదవి విరుస్తుండగా అదే మహిళామణుల్లో ఉచిత బస్సు, నిరుపేదలకు నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ పేదల గుడిసెల్లో వెలుగులు నింపిందన్న ప్రజామోదం తెలియజేస్తోంది. మరో పక్క మహిళల్లో నెలకు రూ.2500లు ఇస్తానన్న హామీ పట్టాలు ఎక్కలేదని విమర్శిస్తూనే జిల్లాలో 2,29,034 మంది అర్హులైన లబ్దిదారులకు 6,25,974 గ్యాస్ సిలిండర్లు రూ.500లకే వంటింటి గ్యాస్ అందించగా మహిళలకు కాస్తంత

## ఆహారంలో విషం ఇచ్చి చంపారు

చల్పాక ఘటనపై స్పందించిన మావోయిస్టులు అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదల 2లో..

# సరిహద్దులో.. రణరంగం

జీడిపల్లి బేస్ క్యాంపుపై నక్సల్ మెరుపుదాడి

ముగ్గురు జవాన్లకు గాయాలు

చర్ల : డిసెంబర్ 06, ప్రభాతవార్త :





16వ పేజీలో...

## అంబేద్కర్ స్ఫూర్తితో మహిళలు ముందడుగులు

ప్రజా కవి , గాయకుడు జయరాజు



9వ పేజీలో...



అశ్రునయనాలతో సాయి తేజకు

## కన్నీటి వీడ్కోలు

అమెరికా నుండి ఖమ్మం చేరుకున్న మృతదేహం

రాపర్తి నగర్ నుండి రామన్నపేట వరకు అంతిమయాత్ర

ముగిసిన సాయి తేజ అంత్యక్రియలు



2లో...

# కొంత మోదం.. మరింత ఖేదం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఊరట నిచ్చింది. అరకొరగా రైతు రుణమాఫీ...ఇక ప్రధానంగా దేశానికి అన్నంపెట్టే అన్నదాత రైతన్న విషయంతో జిల్లాలో సుమారు 1లక్ష 78 వేల మంది రైతులకు రూ.154 కోట్ల 03 లక్షల 20వేల 242 రుణమాఫీ జరిగింది. ఇంకా రుణమాఫీ కాని రైతుల సంఖ్య సుమారుగా లక్షకు పైగా ఉన్నారు. వీరంతా ప్రభుత్వం ఎలాంటి ప్రకటన విడుదల చేస్తుందోనని వేయి కండ్లతో ఎదురు చూస్తున్నారు. మరో పక్క రైతుబంధుపై ఎలాంటి ప్రకటన విడుదల కాకపోవడం పట్ల రైతుల్లో నిరసన వ్యక్తం అవుతోంది. జిల్లాలో మహాలక్ష్మి పథకం కింద ఇప్పటి వరకూ 1కోటి88లక్షల మంది మహిళలకు జీరో టికెట్ జారీచేయడగా రూ.96కోట్లు ఆదా చేసుకున్నారు. జిల్లాలో 2,29,034 మంది అర్హులైన లబ్దిదారులకు 6,25,974 గ్యాస్ సిలిండర్లు రూ.500లకే అందించగా, సబ్సిడీగా ప్రభుత్వం రూ.17,41,71,550లు చెల్లించి 2,49,722 మంది గృహజ్యోతి లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించారు. ఇప్పటి వరకూ ప్రభుత్వం రూ.79.09కోట్లు ఉచిత విద్యుత్‌పై ఖర్చు చేసింది. జిల్లాలో 4,38,641 మంది గృహ జ్యోతి వినియోగదారులు ఉండగా 200 యూనిట్లు ఉచితంగా పొందే లబ్దిదారులు 56.93శాతం మంది ఉన్నారు. జిల్లాలో11,013 మంది రైతులనుండి రూ.6,89,524 క్వింటాళ్ళ సన్నాలు కొనుగోలు చేసి రూ.34,47, 62,000 లు ఇప్పటి వరకూ రూ.500 బోనస్ కింద రైతులకు చెల్లించారు. సీతారామ ప్రాజెక్టుపై కోటి ఆశలు...ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 10లక్షల ఎకరాలకు సాగునీరందించే బృహత్తర ప్రాజెక్టుగా పేరున్న సీతారామ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే వివిధ దశల పనులకు ప్రారంభించారు. అదే రోజున రైతు రుణమాఫీ బహిరంగ సభను వైరా కేంద్రంగా నిర్వహించి రైతులకు సీఎం రేవంత్ రెడ్డి రూ.2లక్షలలోపు రైతురుణాలను పూర్తిగా మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఆరు నెలల కిందటే అమల్లోకి వస్తుందని భావించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సరిగ్గా రెండు రోజుల కిందటే ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా ప్రారంభించగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 2లక్షల మందికి పైగా లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లకోసం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం భర్తీ చేసిన 55,143 ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ముఖ్యంగా పోలీస్ శాఖ ద్వారా 16,067 పోస్టుల్లో , విద్యాశాఖ ద్వారా 11,062, వైద్యారోగ్యశాఖ, గ్రూప్ 4 ద్వారా 8,143, బీసీ సంక్షేమ శాఖ ద్వారా 5,134 పోస్టులు, ఎస్సీ అభివృద్ధి శాఖ 1,769 పోస్టులు, ఎస్టీ సంక్షేమ శాఖ ద్వారా 1,070 పోస్టులు, మైనారిటీ శాఖ ద్వారా 1,369 పోస్టులలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత ఆయా శాఖల్లో ఉద్యోగాలకు నియామకాలు సాధించారు. నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నియోజకవర్గాలకు మంజూరుచేసి నాణ్యమైన విద్యతో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూళ్లను నిర్మించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే మంజూరుకూడా చేసి తొలిఏడాదిలో విద్యా శాఖను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తోంది. మొత్తం మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కొంత మోదం..మరికొంత ఖేదంలా మిశ్రమ స్పందన కనిపిస్తోంది. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సంక్షేమంతో ముందడుగు వేస్తోందో వేచి చూడాలి.

# ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై సంపూర్ణ అవగాహన కల్పించాలి

**ఖమ్మం, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై క్షేత్ర స్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి జిల్లాకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ అందిందని, లాగిన్ ఐడీలు ఇచ్చారని తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపిఒ లు, ఏపీవో లు, మునిసిపల్ కమిషనర్ల కు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులకు శిక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం క్రింద స్వీకరించిన దరఖాస్తుల్లో 357869 దరఖాస్తులు ఇండ్ల నిమిత్తం వచ్చినట్లు, ఇందులో అత్యధికంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 53990 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ అన్నారు. రోజుకు ఒక అధికారిచే కనీసం 40 దరఖాస్తుల పరిశీలన లక్ష్యంగా చేపట్టి, ఈ నెల 20 లోగా దరఖాస్తుల విచారణ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమీక్షలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఒ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఒ ఆశాలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రియదర్శిని హ్యాకథాన్ కార్యక్రమం

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో అర్ ది ఐ ఒ సహకారం తో రెండు రోజుల హ్యాకథాన్ కార్యక్రమాన్ని శుక్రవారం కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ హ్యాకథాన్ అనేది విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంలో పరిశ్రమలోని ఇతర వ్యక్తుల గురించి తెలుసుకోవడంలో సహాయపడే ఆచరణాత్మక అభ్యాస అనుభవాన్ని అందిస్తాయని, ఈ కార్యక్రమాన్ని నమోదు చేసుకున్న విద్యార్థినులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి కార్తిక్ నామ, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధశాఖపై అవగాహనా ర్యాలీ

**క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 6 ప్రభాతవార్త**

అవినీతి నిరోధక వారోత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఖమ్మం రేంజి ఏసిబి వై రమేష్ ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు జిల్లా కోర్టు నుంచి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు బ్యానర్ల చేత పట్టుకొని అవినీతి పర్యవసనాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు అవినీతిని నిర్మూలిద్దాం అవినీతి రహిత సమాజాన్ని పెంపొందించడంలో చర్యలు తీసుకునే విధంగా పౌరులకు అధికారం కల్పించడం అవగాహన ముఖ్య ఉద్దేశం అని ఖమ్మం జిల్లా జడ్జి కే రాజగోపాల్ మాట్లాడుతూ వివరించారు అవినీతి దుష్ఫలితాలు అన్ని స్థాయిల్లో దానిని ఎదుర్కోవడం ముఖ్య ఉద్దేశం అని ప్రాముఖ్యతపై పలు సూచన సలహాలు చేశారు

# వైకుంఠ ఏకాదశికు భద్రాద్రి దేవస్థానం అలంకార పనులకు టెండర్లు ఖరారు

**-రూ.73,84,000ల అంచనాతో టెండర్లు ఆహ్వానం**

**-రూ.52,59,170లకు టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు**

**-వివరాలు వెల్లడించిన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల ఏర్పాట్లకు గాను సంబంధిత పనులకు రూ.73,84,000లు అంచనా వేసి గుత్తేదారులను టెండర్ దాఖలు చేయడానికి ఆహ్వానించగా గుత్తేదారులు రూ.52,59,170లు టెండర్లను దక్కించుకో వడం జరిగిందని దేవస్థాన కార్యనిర్వహణా ధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... ప్రధాన ఆలయ ప్రాంతం, పర్ణశాల, గోదావరి ఘాట్ వద్దకు పెయింట్‌కు రూ.16,25,000లు అంచనా వేసి రూ.13,58,185ల నుంచి వేలంపాట నిర్వహించగా 30 శాతం తక్కువగా పాటదారుడు రూ.9,50,730లకు దక్కించుకున్నారని తెలియజేశారు. అదేవిధంగా గోపురానికి,నిత్యకళ్యాణమండపం, వైకుంఠ ద్వారం, గోశాలకు పంచరంగులు అద్దడానికి రూ.9,20వేలకు అంచనా వ్యయంతో రూ.7,69,550లతో పాట నిర్వహించగా రూ.5,75,623లకే గుత్తేదా రుడు దక్కించుకున్నారని, ప్రధాన ఆలయం వద్ద తాత్కాలిక విద్యుత్ అలంకరణకు రూ.5,70వేలు అంచనాతో పాట నిర్వహి ంచగా రూ.3,23,385లకు, అదేవిధంగా పర్ణశాల దేవాలయం, కళ్యాణమండపం వద్ద 11 రోజులు, గోదావరి ఘాట్ వద్ద 5 రోజులు తాత్కాలిక విద్యుత్ అలంకరణకు రూ.6,90 వేలు అంచనాతో పాట నిర్వహించగా రూ.4,64,010లకు, కళ్యాణమడపం, ప్రధాన ఆలయ ప్రాంతం, పర్ణశాల వద్ద వెదురు చాప పందిళ్ళు ఏర్పాటు, తొలగింపు (అద్దె ప్రాతిపదికన) రూ.3,63వేల అంచనా వ్యయంతో పాట నిర్వహించగా రూ.2,91,103లకు దక్కించుకున్నారని, ఉచిత వసతి గృహాలు, దుస్తులు మార్చుకునే గదులు (అద్దె ప్రాతిపదికన, ఎంఎస్ పైప్ పెండల్స్, కార్పెట్ల ఏర్పాటు, తొలగింపుకు రూ.5,50 వేలు అంచనా వ్యయంతో పాట నిర్వహించగా రూ.4,21,974లకు దక్కించుకున్నారని, ఎల్ఈడీ స్క్రీన్ల అమరిక, ఎల్ఈడీఈ అద్దె ప్రాతిపదికన మొబైల్ వ్యాన్ కొరకు రూ.3,10వేలుఅంచనా వ్యయంతో పాట నిర్వహించగా రూ.1,75,864లకు, అద్దె ప్రాతిపదికన క్లాడ్ డెకరేషన్, స్టేజిని అందించడం కొరకు రూ.4,68వేలు అంచనా వ్యయంతో పాట నిర్వహించగా రూ. 3,44,982లకు దక్కించుకున్నారని, అద్దె ప్రాతిపదికన ప్లైవుడ్ ఆర్చ్ గేట్ల ఏర్పాటు, తొలగింపుకు రూ.2,52వేల అంచనా వ్యయంతో పాట నిర్వహించగా రూ.2,05,500లకు దక్కించు కున్నారని, గోదావరి వద్ద ఫైర్ క్రాకర్స్ సరఫరాకు రూ.6,18వేల అంచనా వ్యయంతో పాట నిర్వహించగా రూ.4,90,001లకు దక్కించుకున్నారని, పూల అలంకరణకు రూ.8,19వేలు, ప్రింటింగ్ సెక్టార్ టిక్కెట్లు, ఆహ్వానాలు, వాల్‌పోస్టర్లు మొదలైనవి రూ.1,99వేలకు దక్కించుకున్నారని తెలియ జేశారు. ఈ పనులన్నీ అధ్యయనోత్సవాల ప్రారంభం లోపు పూర్తి అవ్వాలని గుత్తేదారులను ఆదేశించారు.

# అంబేద్కర్ మహోన్నతుడు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

భారత రత్న, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నతుడని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు,సేవాదళ్,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,బొడ్డు ఓబొందయ్య,సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ , రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అశ్రునయనాలతో సాయి తేజకు కన్నీటి వీడ్కోలు

**క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

అమెరికాలోని షికాగోలోదుండగులు జరిపిన కాల్పుల్లో మృతిచెందినఖమ్మం నగర పరిధిలోని రామన్నపేట విద్యార్థి నూ కారపు సాయి తేజ మృతదేహం ఎట్టకేలకు చేరడంతో శుక్రవారం. సెప్టెంబర్ 30వ తేదీన మృత్యువాత పడిన విద్యార్థి మృతదేహన్ని చికాగోలోని భారత రాయబార కార్యాలయం ద్వారా ఆరో రోజు ఖమ్మం తీసుకురావడానికి విశ్వ ప్రయత్నాలు చేసిన నేపథ్యంలో ప్రజల సందర్శనార్థం ఖమ్మం లోని రాపర్తినగర్ లో ను కారపు కోటేశ్వరరావు వాణి దంపతుల ఏకైక కుమారుడు మృతదేహాన్ని పెద్ద ఎత్తున సందర్శించి పలువురు నివాళులర్పించారు మృతదేహాన్ని ఒక్కసారిగా చూడగానే కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు బంధుమిత్రులు స్నేహితులు రోదనలు మిన్నంటాయి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి ఖమ్మంలోక్సభ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి చికాగోలోని భారత కార్యాలయం అధికారులతో పలుమార్లు మాట్లాడి తన వంతు కృషి చేశారు. శాసన మండలిసభ్యులు తాతా మధు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివిధ రాజకీయ పక్షాలు నాయకులు నగర మేయర్ పునుకొల్లు నీరజ రాజకీయ నాయకులు మృతదేహాన సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు అనంతరం రాపర్తి నగర్ నుంచి స్వగ్రామం రామన్నపేటకు పెద్ద ఎత్తున తరలివచ్చిన జన సమూహంతో అంతిమయాత్ర కొనసాగింది కడసారి చూసేందుకు కట్టలు తెంచుకున్న ప్రజల కట్టడని అదుపు చేయడానికి కష్టతరమైంది కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులని ఓదార్చటం కష్టతరమైంది ఒకానొక కొడుకు కళ్ళముంది దూరం అవటంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు ఏర్పడినప్పటికీ సముదాయించడానికి ఎంతో మంది ప్రయత్నించినా వారు కన్నీళ్లను తుడవ లేకపోయినా కన్న కొడుకును తీసుకురాలేకపోయిన కుటుంబానికి అండగా ఉంటామని పనులు భరోసా ఇచ్చారు అనంతరం బాణసంచా కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు

# సుఖ వ్యాధులు హెచ్ఐవి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలి

**స్వచ్ఛంద సంస్థలకు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి బాయి సూచన**

**ఖమ్మం డిసెంబర్ 6 ప్రభాత వార్త:**

హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణకు స్వచ్ఛంద సంస్థలు కృత నిశ్చయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో జాగృతి స్వచ్ఛంద సంస్థ, జనవాని స్వచ్ఛంద సేవా సంస్థ వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ సంస్థ సిబ్బందికి జిల్లాలో ఉండే సెక్స్ వర్కర్లను లెక్కించటానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ హెచ్ఐవి నివారణలో భాగంగా కొత్త హైరిస్క్ గ్రూప్ ప్రవర్తన కలిగిన వ్యక్తులను ఎప్పటికప్పుడు కనిపెడుతూ వారికి ఆరోగ్యపరమైన సర్వీస్ లను అందించి వారి ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని ,సుఖ వ్యాధులు, హెచ్ఐవి రాకుండా నివారించాలని, ఖమ్మం జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వెంకటరమణ , అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి.సైదులు. డి. రామారావు ప్రోగ్రాం ఆఫీసర్, డెమో సాంబశివ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ యూనిట్ సిబ్బంది సత్యకుమార్, నాగయ్య, మహమూద్ అలీ, వీరయ్య, రామకృష్ణ పాల్గొన్నారు

# వరుస దొంగతనాల నేరస్తుని అరెస్టు

**రూ2లక్షల నగదు తో పాటు,రూ.4.68 లక్షల సొత్తు, మరో రెండు లక్షల కెమెరాలు స్వాధీనం.**

**వివరాలు వెల్లడించిన వైరా ఏసిపి**

*మధిర డిసెంబర్ 6 ప్రభాతవార్త*

మధిర పట్టణంలో గడిచిన కొద్దికాలంగా జరుగుతున్న వరుస దొంగతనాల పై దృష్టి సారించిన పోలీసులు ఎట్టకేలకు నిందితున్ని శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. మధిర సర్కిల్ కార్యాలయంలో వైరా ఏసిపి రెహమాన్ ఇందుకు సంబంధించి నిందితుని తోపాటు స్వాధీనపరచుకున్న వస్తువులను మీడియా ముందు ఉంచి వివరాలు వెల్లడించారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన బండి గోపి (33), ప్రైవేటు కార్ డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. ఆన్లైన్ బెట్టింగులు ఇతర ఆర్థిక అవసరాల కోసం చిరు దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో మధిర పట్టణంలో పలు ప్రాంతాల్లో గ్రామాల్లోని గంపలగూడెం వత్సవాయి పెనుగంచిప్రోలు తదితర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డాడు. ఇటీవల మడుపల్లి గ్రామంలో లక్కిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఇంట్లో జరిగిన చోరీ కేసు విషయమై పట్టణ ఎస్ఐ ఎన్. సంధ్య ద ర్యాప్తు చేస్తున్న క్రమంలో పలువురు పాత నేరస్తులపై దృష్టి సారించారు. ఈ క్రమంలో శుక్రవారం



ఉదయం మండల పరిధిలోని ఆత్కూరు గ్రామ రింగ్ రోడ్డు వద్ద అదనపు ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో నిందితుడు గోపి చాణకు చెందిన డిజైర్ కారులో తాను చోరీ చేసిన వస్తువులను అమ్మేందుకుగాను ఖమ్మం వెళ్తున్న క్రమంలో కారును ఆపి పరిశీలిస్తుండగా, గోపి అనుమానాస్పదంగా వ్యవహరించడంతో కారు తో సహా అతన్ని అదుపులోకి తీసుకుని, ఇతని వద్ద రూ.4.50 లక్షల విలువ గల సుమారు 150 గ్రాముల బంగారం వస్తువులు, రూ 18 వేల విలువగల రెండు వందల గ్రాముల వెండి వస్తువులు, మరో 2 లక్షల రూపాయల విలువగల రెండు కెమెరాలు, సిసి కెమెరాల డివిఆర్ కిట్టు తో పాటు రూ.2 లక్షల నగదును అతని వద్ద స్వాధీనం చేసుకున్నట్లు ఎసిపి వివరించారు. ఆతన్ని విచారించగా మధిర పట్టణ పరిధిలో ఏడు దొంగతనాలకు సంబంధించి నేరాన్ని తానే చేసినట్లు ఒప్పుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితున్ని అతని వద్ద స్వాధీనం చేసుకున్న నగదు, సొత్తు, వస్తువులను కోర్టు ఎదుట హాజరు పరుచనున్నట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. కేసు దర్యాప్తు తో పాటు నేరస్తుని అదుపులోకి తీసుకొని నగదు సొత్తు వస్తువులను రికవరీ చేయడంలో బాధ్యతగా వ్యవహరించిన పట్టణ ఎస్సై ఎన్.సంధ్య. అదనపు ఎస్సై ఎన్.చంద్రశేఖర్, ఏ ఎస్ ఐ డి.లచ్చు, కానిస్టేబుళ్ళు ఎ.సుమన్, బి.జనార్ధన్, జి. సైదులు, డి.కృష్ణయ్య, హోంగార్డు షేక్ రవి లను ఎసిపి రెహమాన్, సీఐ మధు అభినందించి నగదు రివార్డులను అందజేశారు.

# పోలీసుశాఖలో హోంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం

**- ఘనంగా 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

*కొత్తగూడెం క్రైం, ప్రభతవార్త:*

పోలీసు శాఖలో హోంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 62 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ ఫంక్షన్ హాలులో ఈ రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాంతి కపోతాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వరదలు సంభవించినపుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హోంగార్డ్ ఆఫీసర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో





అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారిజి సూచించారు. హోంగార్డ్స్ ఆఫీసర్స్ యొక్క సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవి విరమణ చెందుతున్న 09 మంది హోంగార్డ్స్ ఆఫీసర్స్కు ఈ సందర్భంగా బహుమతు లను అందజేశారు. అదేవిధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 06 గురికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. హోమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ గారు ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సీఐలు సంజీవ్ కుమార్, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, సురేష్,టి. కరుణాకర్, ఇంద్రాసేనారెడ్డి, ఆర్ఐలు హోమ్ గార్డ్స్ ఇంచార్జి ఆర్ఐ నరసింహారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఆపరేషన్స్ ఆర్ఐ రవి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకుండా సంబరాలు చేయడం విడ్డూరం

*వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి*

*మండల బిఆర్ఎస్ నాయకుల డిమాండ్*

*ములకలపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ జెడ్పీటిసి సున్నం నాగమణి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం ములకలపల్లిలో నాయకులు శనగపాటి సీతారాములు నివాసంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఏ ఘనకార్యం చేశారని ఈ సంబరాలు, ఏం పథకాలు అమలు చేశారని ఈ సంబరాలు జరుపుకోవాలని ప్రశ్నించారు. ఈ సంబురాలు కాంగ్రెస్ నాయకులు జరుపుకునే సంబరాలే గాని తెలంగాణ ప్రజలు జరుపుకునే సంబరాలు కాదని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఒక్క మహిళలకు ఉచిత ఆర్టిసి ప్రయాణం తప్ప గృహజ్యోతి, ఉచిత గ్యాస్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. రైతుభరోసా రూ.15వేలు అటకెక్కిందని, రూ.4వేల పెన్షన్ ఊసే లేదని, ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు ఇంతవరకూ మొదలు కాలేదని, 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ విషయంలో చాలామందికి రాలేదని, కల్యాణలక్ష్మికి ఇస్తానన్న తులం బంగారం ఇవ్వడం లేదని, నిరుద్యోగ భృతి, రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేయాలని మండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శనగపాటి మోహరారాణి, బండి కొమరయ్య, పుష్పాల చంద్రరావు, హనుమంతు, బైట రాజేష్, పుష్పాల సాయి, గడ్డం నతానియేలు, తానం కృష్ణ, గోలి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అత్యాచారం కేసులో.. నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష

*నేలకొండపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త :*

అత్యాచార యత్నం కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ ఖమ్మంలోని ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి కె ఉమారాణి శుక్రవారం తీర్పు చెప్పారు. 2021 మే 25 వతేదీన ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మూటాపురం గ్రామానికి చెందిన ఓ చిన్నారిని అదే గ్రామానికి చెందిన బానోతు దీప్లా ఇంటి నుంచి తీసుకెళ్లి వివస్త్రను చేసి తన పక్కన మంచం మీద పడుకో బెట్టుకున్నాడు. అది చూసిన చిన్నారి తల్లిదండ్రులు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నేలకొండపల్లి పోలీసులు కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడికి 10 సంవత్సరాల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానాతో పాటు రూ 3 లక్షల రూపాయలు కాంపెన్సేషన్ ఇవ్వాల్చిందిగా తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పీపీ ఎండి హిర్షద్, వాదించగా లీగల్ ఎడ్వైజర్ ఎం ఉమా రాణి, ఏసిపి బస్వారెడ్డి, కోర్టు కానిస్టేబుల్ మందా రామారావు, హోంగార్డు ఆఫీసర్ చిట్టిబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, కోర్టు లైజన్ ఎంఏ రషీద్ సహకరించారు.

## ఆర్టీసీ బస్సు ఢీకిని ఇద్దరు యువకులు మృతి..

*ఖమ్మం రూరల్, ప్రభాత వార్త :*





ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఖమ్మం రూరల్ మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయి పేట పరిధిలోని పడమటితండాకు చెందిన మూడు హర్ష (19), గుగులోతు శివరాజు (19) ద్విచక్ర వాహనంపై ఖమ్మం సూర్యాపేట వైపు వెళ్తున్నారు. వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ ప్రాంతంలో సూర్యాపేట వైపునుంచి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదం విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ముష్క రాజు తెలిపారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు బార్ ఘనంగా నివాళి

*కొత్తగూడెం లీగల్, డిసెంటర్ 6 - ప్రభతవార్త:*

డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్, భారత రాజ్యాంగ నిర్మాత మరియు సమానత్వం, సామాజికన్యాయంకోసం అహర్నిశలు పోరాడిన మహాను భావుడికి నేటిరోజుఘనంగా లక్కినేని సత్యనారాయణ, ఘనం గానివాళులర్పించారు. ఈ సందర్భంగాఅధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడు తూ... అంబేద్కర్ తన జీవితాన్ని దళితుల హక్కుల, సమాజంలో సమానత్వం మరియు . సామాజిక వివక్షను వ్యతిరేకిస్తూ ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయం. 1950లో భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి, దేశానికిఒక మోలిక హక్కులపునా దిఏర్పరిచిన నాయ కుడు., .డాక్టర్ అంబేద్కర్‌కి కార్యవర్గసభ్యు లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు


**IN THE COURT OF THE HON'BLE II ADJ & II AMSJ CUM II ADDL FAMILY COURT JUDGE, MMD AT: MEDCHAL**

**F.C.O.P. No. 356 OF 2023**

BETWEEN:

**KUNCHANGI NAVJYOTI,** D/o. K. Simhachalam, C/o. M. Himalakshmi, Aged about 40 years, Occ: Private Employee, R/o. Flat No.101, Khailash Hills, Gajularamaram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District. Email: navjyoti.max@gmail.com, Contact No: 9966564600 **...Petitioner**

AND

**RAYALA NAVEEN KUMAR,** S/o. R. Venkateshwarlu, Aged about 38 years, Occ: Private Employee, R/o. 3-2-16/4, BCM Road, Old Palvancha Bhadradri, Kothagudem Dist, TS-507115, Email: rnaveen.mba@gmail.com, Contact No - 7672028030 **...Respondent**

WHEREAS the Petitioner herein has instituted the above petition FCOP 356/2023 for divorce against the Respondent Rayala Naveen Kumar, filed under section U/s.13(1)(ia) & U/s. 26 for Child Custody and for return of Streedhan amount u/s.27 of the Hindu Marriage Act and the above petition is posted on **19-12-2024,** for appearance of the Respondent. Take notice that if he is having any objection he may appear before the Family Court Judge, Medchal at **10.30 AM,** either in person or through a counsel duly instructed failing which the matter will be decided on merits.

BY ORDER OF THE COURT

**Sd/- VYASRAJ HARNOOR**
**Advocate**
1-2-607/33, SBH Colony
Gandhinagar, Hyderabad - 80.
**E-mail: vyasharnoor@gmail.com**
**vyas.adv@gmail com**
**Cell : 9704500951, 9640802087**




## ప్రతిభ గల విద్యార్థినికి పీవో ల్యాప్‌ట్యాప్ వితరణ

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ప్రతి విద్యార్థిని ఏకాగ్రత కోల్పోకుండా తోటి విద్యార్థినీలను మంచివారితో స్నేహం చేసుకొని చదువు పట్ల మక్కువ చూపించి తాను అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం చేస్తూనే ఉండి భవిష్యత్తులో పై చదువులు చదివి జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. బి. రాహుల్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో ఇల్లందు మండలం భూపేష్ నగర్ తండ గ్రామానికి చెందిన వాంకుడోత్ వర్షిని, భద్రాచలం గురుకులం కళాశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి, 10వ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి, ఇంటర్మీడియట్ సిరోల్లో సి ఒ ఈ లో చదివి జేఈఈ మెయిన్స్ ఎంట్రెన్స్ రాసి 72 మార్కులతో ఉత్తీర్ణత పొంది, 3067 ర్యాంకు రావడంతో చత్తీస్గఢ్ రాష్ట్రం ఎన్ ఐ టి రాయపూర్ ఇంజనీరింగ్ లో సీట్ రావడం జరిగిందని, ప్రస్తుతం ఈ విద్యార్థి రెండవ సంవత్సరం మైనింగ్ ఇంజనీరింగ్ చదువుతున్నదని, గిరిజన సంక్షేమ శాఖ తరపున ల్యాప్టాప్ ను అందించడం జరిగిందని ఆయన అన్నారు. మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సులో అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన ఆమెకు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు తల్లి భారతి సమక్షంలో ల్యాప్టాప్ ను అంద చేసి, ఈ విద్యార్థిని పై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సాయం అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అత్యుత్తమ ర్యాంకు రాయపూర్ లో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సులో రావడం సీటు రావడానికి కృషిచేసిన తల్లిదండ్రులకు, కళాశాల ప్రిన్సిపాల్ లకు, అధ్యాపకులకు, మరియు విద్యార్థికి అభినందిస్తూ భవిష్యత్తులో తాను అనుకున్నది తప్పకుండా సాధించాలని ఆయన ఆశీర్వదిస్తూ, ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించి పై చదువులు చదవాలని ఆయన అన్నారు. ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు విద్యార్థి తల్లి భారతి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ముస్లిం యువతి వివాహానికి రోటరీ ఆర్థిక సహాయం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

నిరుపేద కుటుంబంకు చెందిన ముస్లిం యువతీ వివాహానికి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆర్థిక సహకారం చేసింది. చర్ల గ్రామానికి చెందిన తస్లీమ్ ఫర్జాన్, జమాలుద్దీన్ ముస్లీమ్ దంపతుల కుమార్తె రిజ్వానా వివాహానికి సంబంధించి రోటరీ క్లబ్ భద్రాచలం రొటేరియన్స్ రూ. 18,000 ఆర్థిక సహకారం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం భద్రాచలంలో జరిగిన ఒ కార్యక్రమంలో యువతి తల్లి ఫర్జానాకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దారా బాలాజీ, కార్యదర్శి నాకల విద్యాసాగర్, రోటి క్లబ్ మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ తోటమళ్ళ బాలయోగి, సభ్యులు బందు. నరసింహ రావు, వెంకటస్వామి, రజిని తదితరులు పాల్గొన్నారు.



# కల్తీలేని ఆహారమే ఆరోగ్యకరం

**-గిరిజనులు తయారు చేసిన ఆహారపదార్థాలను కొనుగోలు చేయండి**

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



పాత తరం ఆదివాసి గిరిజనులు అడవులలో సహజంగా ప్రకృతి వరంగా దొరికే కందమూలాలు, దుంపలు మరియు పోడు వ్యవసాయం చేసుకొని ఎటువంటి కల్తీ లేని స్వచ్ఛమైన ఆహారాన్ని తీసుకొని వంద సంవత్సరాలు పైనే జీవించారని, అటువంటి ఆరోగ్యాన్ని ఇచ్చే వంటకాలు గిరిజన మహిళలు తయారుచేసిన ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం రోడ్డులోని గోపాలకృష్ణ థియేటర్ ఎదురుగా ఓం శక్తి వారి మల్టీ ప్రొడక్ట్స్ ఐటిడిఏ సహకారంతో నెలకొల్పిన వివిధ రకాల ఆహార పదార్థాల షాపును ఓం శక్తి మహిళలతో కలిసి పూజలు నిర్వహించి ఆయన ప్రారంభించారు. షాపులోని అవిసె లడ్డు, రాగి లడ్డు, నువ్వుల లడ్డు గోరి మిఠాయి, చెక్కలు, ఇప్పపువ్వు, తేనె మరియు ఇతర పౌష్టికారమైన ఆరోగ్యాన్ని ఇచ్చే తినుబండారాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఆదివాసి మహిళలు ఎటువంటి కల్తీ లేకుండా సహజంగా దొరికే జొన్నలు, రాగులు, తేనె, ఇప్ప పూలు మరియు ఇతర ఆకుకూరలకు సంబంధించిన ఆహార పదార్థాలు వారే సొంతంగా తయారు చేసి అమ్మకాలు జరిపి ఆర్థికంగా లబ్ధి పొంది జీవనోపాధి కల్పించుకుంటున్నారని, ప్రతి సోమవారము ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, ముఖ్య సందర్భాలలో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రముఖులకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఎటువంటి కల్తీ లేకుండా వారు సొంతంగా తయారు చేసిన ఈ తినుబండారాలు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని, వీరు తయారు చేసిన వస్తువులు శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని సమపాళ్లల్లో కలిపి తయారుచేస్తారని, అటువంటి ఆరోగ్యాన్ని ఇచ్చే తినుబండారాలు ఇంటిల్లిపాది తినుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు వీరు తయారు చేసిన మునగా కారంపొడి, అవిశ కారం పొడి, అంబలి, జొన్న జావా, రాగిజావ, కారంపూస, కొబ్బరి లడ్డు, ఘటక అన్నం, రాగి సంగటి, పెసరపప్పు పులగం, ఆకుకూర పప్పు, నువ్వుల అరిసెలు కాక సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ వారి సహకారంతో శిక్షణ తీసుకున్న సర్ఫ్, క్యాండిల్స్, జెల్ క్యాండిల్స్ ,ఫినాయిల్ సరసమైన ధరలకు అందించి, వీటి యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలిసేలా మహిళలు వాటి తయారీ విధానం గురించి షాపుకు వచ్చే ప్రజలకు భక్తులకు తెలియజేయాలని, అలాగే ఈ ఆహార పదార్థాల యొక్క ధరల జాబితా తయారుచేసి షాప్ ముందు ప్రదర్శించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓం శక్తి మహిళా గ్రూప్ సభ్యులు సుధారాణి, కమల, వసుంధర, విజయదుర్గ, సీతారామలక్ష్మీ, అనసూర్య, రాజ్యలక్ష్మీ, సిహెచ్ కమల, శీలం దుర్గ, వెంకటలక్ష్మీ, తిరుపతమ్మ, కృష్ణవేణి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత

**-రూ.24.5లక్షల విలువ గల గంజాయి పట్టివేత**

**-గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన దుమ్ముగూడెం పోలీసులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

నిషేధిత గంజాయిని తరలిస్తుండగా దుమ్ముగూడెం పోలీసులు శుక్రవారం దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి భారీగా గంజాయిని స్వాధీన పరచుకున్నారు. దుమ్ముగూడెం పోలీసులు మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామ శివారులో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్ర వైపు నుంచి మారాయిగూడెం మీదుగా వస్తున్న ఒక కారును పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. ఆ కారులో గంజాయి ఉన్నట్లు గుర్తించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన బానోత్ కిరణ్‌కుమార్, ఒడిస్సా రాష్ట్రం మల్కాజ్‌గిరి బెజంగివాడ గ్రామానికి చెందిన ఖగపతిదక్కడ్ అనే ఇద్దరిని గుర్తించి అరెస్టు చేశారు. వాహనంలో భారీ స్థాయిలో గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. రూ. 24.5లక్షల విలువ చేసే 97.62 కేజీల గంజాయిని, రెండు సెల్‌ఫోన్లు, కారును స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణ విఘాతం కలిగించేలా ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాలు అమ్మినా, కొన్న, సరఫరా చేసినా, వినియోగించినా, నిల్వ ఉంచినా, సాగు చేసినా, నిషేధిత మాదకద్రవ్యాలకు సంబంధించి ఏ ఇతర కార్యక్రమాలలో అయినా పాలుపంచుకుంటే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, దుమ్ముగూడెం సీఐ బి.అశోక్‌బాబు హెచ్చరించారు. అటువంటి వ్యక్తుల సమాచారం ఎవరికైనా తెలిస్తే దుమ్ముగూడెం సీఐ నెంబర్ 8712682115, ఎస్సై 1 : 8712682118, ఎస్సై 2 : 8712682117 నెంబర్‌లకు తెలియపరచాలని, అటువంటి వ్యక్తుల సమాచారం రహస్యంగా ఉంచబడతాయని దుమ్ముగూడెం సీఐ తెలిపారు.



## భారత రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్.అంబేద్కర్‌కు ఘననివాళి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భారత రాజ్యాంగ నిర్మాణ బీ.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం భద్రాచలం పట్టణ వ్యాప్తంగా పలు రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు ఘననివాళులు అర్పించారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దళిత సంఘాల నాయకులతో కలిసి పట్టణ ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అదేవిధంగా భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణంలో న్యాయమూర్తి శివనాయక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఐటిడిఏ కార్యాలయంలో ఐటిడిఏ ప్రాజెక్టు బి.రాహుల్ అంబేద్కర్‌కు ఘననివాళులు అర్పించారు. అదేవిధంగా బీఈడీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.ఎం.వీరునాయక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానె రామకృష్ణ, బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్, సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కారం పుల్లయ్య, ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పాయం రవివర్మ, పూనెం వీరభద్రం, ముర్ల రమేష్, కుంజా శ్రీను, తదితరులు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలి

### - డీసీడీసీ సమావేశంలో

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, - (ప్రభతవార్త):*





సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ (డీసీడీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... పశుసంవర్ధక శాఖ అధికారులు కేవలం పశువులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం, వాటి సంఖ్య నమోదు చేయడం మాత్రమే కాకుండా పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో గ్రామంలో ఎన్ని పశువులు ఉన్నవి పాడి పరిశ్రమలు నెలకొల్పితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది అనే ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. అజోల్ల పెంపకం, పశుగ్రాసం పెంపకం పై దృష్టి సారించి వృద్ధి చేయడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. డిసిసిబి మరియు నాబార్డ్ వారి సహకారంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. మత్స్య శాఖ అధికారులు ఆసక్తిగల మహిళలకు చేపల పెంపకం పై శిక్షణ ఇవ్వడం మరియు నాబార్డ్ ద్వారా చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు రుణ సహాయం అందించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పండించే ప్రాంతాల్లో మొక్కజొన్న ఆకుల ద్వారా దానా తయారీ పరిశ్రమల స్థాపనకు ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు చేపల పెంపకం మరియు దానా తయారీ పరిశ్రమలపై అవగాహన కల్పించాలని అన్నారు. డిసిసిబి మరియు నాబార్డ్ తమ పరిధిలో నూతన ఆలోచనలను పెంపొందించడంతోపాటు నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుల క్రింద పత్తి విత్తనాల నుండి ఆయిల్ సేకరణ పరిశ్రమ, చేపల దాన తయారీ పరిశ్రమ, పాడి పరిశ్రమ మరియు కమ్యూనిటీ పశువుల షెడ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ అధికారులు జిల్లాలో 150 చేపల పెంపకం యూనిట్ లో స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, డిస్ట్రిక్ డెవలప్మెంట్ మేనేజర్ (నాబార్డ్ )మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత..

### ఖ- డీసీపీయూ సమావేశంలో

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, - (ప్రభతవార్త):*






జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డీసీపీయూ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ... జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్, ఇటుక బట్టీలు మరియు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు మరియు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి, విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లకావత్ శ్రీను మరణం బాధాకరం

*జూలూరుపాడు, డిసెంబర్ 6 - (ప్రభతవార్త):*



జూలూరుపాడ్ మండలం మచిన పేట గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులుగిరిజన సంఘం నాయకులు లకావత్ శ్రీను తెల్లవారుజామున గుండె పోటు తో మరణించటం బాధాకరమని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పెద ప్రజలు పక్షాన ఉండి, నిరంతరం శ్రమించాడని వారి మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం సిపిఐ మండల సమితి పక్షాన తెలియజేశారు, నివాళులు అర్పించిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చాంద్ పాషా,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ తదితరులు నివాళులర్పించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## అన్నదాతకు అండగా మేమున్నామంటూ స్టేషన్ ని ముట్టడించిన రైతన్నలు



*చంద్రుగొండ ప్రభాతవార్త*

మండలంలోని రావికంపాడు గ్రామానికి చెందిన ఇమ్మడి శ్రీను కౌలు రైతుకు చెందిన మూడు ఎకరాల మిర్చి తోటకు గడ్డి మందును కలిపిన వారిని త్వరగా పట్టుకొని కఠినంగా శిక్షించాలని శుక్రవారం అదే గ్రామానికి చెందిన 50 మందికి పైగా అన్నదాతలు స్థానిక పోలీస్ స్టేషన్ ముట్టడించారు అన్నదాతలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పంట నాశనం చేసిన వాళ్లని కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావతం జరగకుండా ఉండాలని అదేవిధంగా మిర్చి తోట ఎండిపోవటానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక ఎస్సైని కోరినట్లు తెలిపారు శ్రీనుకు న్యాయం జరిగే వరకూ ఎక్కడకైనా ఎంత దూరమైనా వెళ్లి శ్రీనుకు అండగా అన్నదాతల అందరం ఉంటామని తెలిపారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



*చంద్రుగొండ. ప్రభాతవార్త*

అంబేద్కర్ సామాజిక దార్శనికుడు.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు మండల కమిటీ సభ్యుడు నాగరాజు అధ్యక్షతన శనివారం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో తోలుత సామాజిక విప్లవ కాంతిరేఖ అంబేద్కర్ కు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు శంకర్, దాసరి రామారావులు తొలుత అంబేద్కర్ గారి మెడలో పూలమాల వేసి, మాట్లాడుతూ నేటి కాలం అంబేద్కర్ యుగం, అంబేద్కర్ జీవన గాధలు వ్యక్తిత్వ నిర్మాణ శిల్పం దాగి ఉందని ఆయన తల్లిదండ్రులు నీతి నిజాయితీకి నిలువుటద్దం లాగా తనను పెంచారని అంబేద్కర్ తండ్రి టీచర్గా మహర్ సైన్యం రెజ్మెంట్లో పనిచేశారని అదే త్యాగం అదే క్రమశిక్షణ అంబేద్కర్ కు వారసత్వంగా వచ్చాయని నేడు తాడిత పీడిత వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల రక్షణ చట్టం భారత రాజ్యాంగం అని వారు భవితికంగా ప్రజల నుంచి దూరమైన వారి ఆశయం కోట్ల మంది ప్రజా హృదయాల్లో నిలిచి ఉంటుందని వారికి ఇవే ఘనమైన నివాళులు అని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు తంబళ్ల. మంగయ్య, పోతురాజు. రాజారావు, ఇల్లంగి. బాలకృష్ణ, బడుగు. గణేష్, పానం. నరేందర్, నందనూరు. వినోద్. బేతి. నాగబాబు, బేతి. దాసు, తలారి. అరవింద్ బేతి. వంశీకృష్ణ, బడుగు. చరణ్ బడుగు .అఖిల్ నందనూరు. సాయి, తాళ్లపల్లి. ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేత

కొత్తగూడెం క్రైం, - ప్రభతవార్త: గడిచిన అక్టోబర్ 21 పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన పోలీస్ అధికారులు సిబ్బంది, విద్యార్థులకు ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. కేటగిరీల వారీగా నిర్వహించిన ఈ వ్యాస రచన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతగా ఎంపిక చేయడం జరిగింది. ఎస్సై, ఆ పై స్థాయి అధికారులకు ఇచ్చిన అంశం 'సౌండ్ మైండ్ ఇన్ ఏ సౌండ్ బాడీ" లో మొదటి బహుమతి అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్, రెండో బహుమతి పీ టీమ్ ఆరెస్సై రమాదేవి, మూడో బహుమతిని ఆర్ఎస్ఐ జగన్మోహనాచారి లు గెలుచుకున్నారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ



వరకు ఇచ్చిన అంశం "మై రోల్ ఇన్ ఇంప్రూవింగ్ పోలీస్ ఇమేజ్ ఇన్ సొసైటీ" లో డి సి ఆర్ బి లో ఏఎస్ఐ గా పని చేస్తున్న రఘురాములు మొదటి బహుమతిని, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రామ్ దాస్ రెండో బహుమతిని, టేకులపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఉపేందర్ రావ్ మూడో బహుమతిని గెలుచుకోవడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులకు ఇచ్చిన అంశం 'జుడీసియస్ యూసేజ్ ఆఫ్ మొబైల్ ఫోన్స్" లో కొత్తగూడెం పట్టణంలోని శ్రీ ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చదువుతున్న శ్రీ కారుణ్య మొదటి బహుమతిని, పాల్వంచలోని శ్రీ సాయి స్ఫూర్తి డీఏవీ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న యువతేశ్వరి రెండో బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ పోటీలలో జిల్లా నుండి విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈరోజు అందుబాటులో ఉన్న విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

పాల్వంచ టౌన్, - ప్రభతవార్త: సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అంటరాని తనంపై అలుపెరగని



పోరాటం చేసిన వ్యక్తి అనీ, రాజ నీతిజ్ఞుడు, న్యాయకోవిదుడు, ఆర్థిక వేత్త అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, బండి నాగరాజు, అఖిల భారత బీసీ/జీసీ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ దేవదాస్, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య, ముళ్ళపూడి రాజేంద్ర కుమార్, దాసరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చింతా నాగరాజు, శీ.శీ. చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, బాషా, మాలోత్ కోటి నాయక్, జమాల్ సైదులు, మిరియాల వెంకటేశ్వర్లు,, ఎలకా రామస్వామి, కొత్తపల్లి శ్రీను, కొలపూడి ప్రవీణ్, సందీప్, వంగలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



జూలూరుపాడు, డిసెంబర్ 6 - ప్రభతవార్త: వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడులో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత దేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి విగ్రహానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకంగా క్రియాశీలక ఉద్యమాలు ప్రారంభించారని, ప్రజా తాగునీటి వనరులు తెరిచేందుకు ప్రజా ఉద్యమాలు మరియు పాదయాత్ర ప్రారంభించారని అన్నారు. హిందూ దేవాలయంలో ప్రవేశించే హక్కు కోసం పోరాటాన్ని కూడా బాగా కృషి చేశారు, అతని రచనల్లో ఎవరు శూద్రులు అనే పుస్తకాన్ని గొప్పగా రచించాడు, దానికి ఆయన కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసి భారత రాజ్యాంగాన్ని చక్కగా రూపొందించారు భారత ప్రభుత్వం అంతా కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియాని అత్యంత ప్రామాణికంగా తీసుకుంటుంది ,అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోదుగు సుగుణ రావు, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ గారు, దళిత సంఘాల సీనియర్ నాయకులు మోదుగు ఆదాం, నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరావు, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు నాగరాజు, ధరావత్ రాంబాబు, రామ్ శెట్టి నాగేశ్వరరావు, వందనపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

వీణవంక, ప్రభాత వార్త: హైదరాబాద్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కలవడానికి వెళ్లకుండా ముందస్తుగా శుక్రవారం వీణవంక మండలం మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య, కొండపాక మాజీ ఎంపీటీసీ మమత తిరుపతి రెడ్డిలను అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

# వివిధ హోదాలలో ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులు

పాల్వంచ టౌన్, - ప్రభతవార్త: తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి ఆన్లైన్ ఓటింగ్ ద్వారా జిల్లా నియోజకవర్గ మండల, పట్టణ స్థాయి వివిధ హోదాలలో ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకు పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ... మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధిని దేశ ప్రధాని చేయాలనే ఏకైక లక్ష్యంతో యువజన కాంగ్రెస్ నాయకులు పని చేయాలని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం



అమలు చేస్తున్న ఆరు గారంటీ లను పేద ప్రజలకు చేరువగా తీసుకెళ్లాలని, భవిష్యత్ లో యువకులకే కాంగ్రెస్ పార్టీ లో పెద్ద పీట వేస్తారని అన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచి నకొత్తగూడెం అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ శశి నాయక్, జనరల్ సెక్రటరీ జక్కుల రాము, పాల్వంచ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సోమిశెట్టి భార్గవ్, భూక్యా కళ్యాణ్, గండు భరత్, రూరల్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన వీరమల్ల గణేష్ తదితరులను కండువాలతో అభినందించి, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నూకల రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మరాజు విజయ్, ఒలపల్లి రాంబాబు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, సన్నీ, తరుణ్, పోచమళ్ళ నగేష్, ముత్యాల ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో చెట్లు నరికించిన గురుకులం ప్రిన్సిపాల్

### - ఇక్కడ పాటా లు కన్నా చెట్లు నరికించడం ఆనవాయితీ

పాల్వంచ టౌన్, - ప్రభతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లిలో ఉన్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థుల చేత కొడవళ్ళు చిట్టి చేతులతో పట్టించి హాస్టల్ ఆవరణలో ఉన్న చెట్లను నరికిస్తున్నారు. ప్రభుత్వం ఓ పక్కన పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ వారి భవిష్యత్తుకు తగిన విద్యను బోధించాలని చెబుతున్నప్పటికీ అందుకు భిన్నంగా కిందిస్థాయిలో కొన్నిచోట్ల రెసిడెన్షియల్



కళాశాలలు పాఠశాలల్లో ఇలాంటి ఘటనలకు పునరావృతం అవుతుండటం విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలు నెలకొంటు న్నాయి విద్యార్థులతో పని చేయిస్తున్న సమయంలో విషపూరిత సర్పాలు లేదా చెట్లు నరికే సమయంలో ఏదైనా ప్రమాదం



సంభవిస్తే విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటే ఒళ్ళు జలదరి స్తుంది చెట్లు నరికే చోట 33 కెవి లైన్ విద్యుత్తు తీగలు ఉన్నాయి కానీ ఆ ఉపాధ్యా యులకు మాత్రం చీమకుట్టినంత ఆలోచన కూడా రాకపోవడం పలు విమర్శలకు తా



విస్తుంది సంబంధిత అధికారులను వివరణ కోరెందుకు మీడియా విలేకరులు కళాశాల లోపల కి గతంలో వెళ్లగా ఉపాధ్యాయులను విద్యార్థులను ఉసి కొలిపి దౌర్జన్యానికి దిగపటం జరిగిందని ఆరోపణలు వినిపిస్తు న్నాయి ఆ కళాశాలలో ఈ విషయమై



సంబంధిత ప్రిన్సిపాల్ ను వివరణ కోరిక పిల్లలతోటి పనిచేయమని జీవో ఉందని సమాధానం చెప్పటం కొసమెరుపు అయింది ఈ విషయమై ఆర్ సి ఓ ను వివరణ కోరగా విద్యార్థులతో చెట్లు నరికించాలని పనిచేయిం చాలని జీవో ఉన్నదని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజే యడాన్ని తనకు తెలియజే యడంతో అలాంటి జీవోలు ఏమీ లేవని విద్యార్థులతో పని చేయించడం విషయంపై సంబంధిత ప్రిన్సిపాల్ ను వివరాల్ అడిగి తెలుసుకుంటానని ఆమె తెలిపారు

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు





మధిర డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మా తడా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ మల్లు నందిని విక్రమార్క పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాది జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పలువురు నాయకులు నివాళులర్పించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పాపినేని రామ నరసయ్య, పడకంటి మురళి తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం మల్లాది హనుమంతరావు తదితరులు అంబేద్కర్కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం ,పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా జాతి నడిపించిన మహానుభావుడు ప్రపంచ మేధావి, న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త, "భారతరత్న" డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు దళిత సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మేధావి అంబేద్కర్

బోనకల్.ప్రభాతవార్త,,

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మహా మేధావి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ అన్నారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు, గుగులోతు నరేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రపంచ మేధావి అన్నారు. భవిష్యత్తులో జరగబోయే అంశాలను భారత రాజ్యాంగంలో ముందుగానే పొందుపరిచిన మేధావి అన్నారు. ఆయన నేతృత్వం వహించి రాసిన రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలందరూ అమలు చేసుకుంటున్నారన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ఒక ప్రత్యేకమైన స్థానం గౌరవం ఉందన్నారు. ఆయన పొందుపరిచిన రిజర్వేషన్ల విధానము వలన నేడు అనేక సామాజిక వర్గాలు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారన్నారు. నిత్యం శ్రామికుల అభివృద్ధి కోసం తన జీవితాంతం పాటు పడ్డాడు అన్నారు. ఆయన చదువుకునే సమయంలో అనేక ఆటు పోటులు ఎదుర్కొని తన లక్ష్యాన్ని సాధించాడు అన్నారు. భారతదేశంలో ఎంతోమంది మేధావులు ఉన్న భారత రాజ్యాంగం రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు స్థానం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోయినపల్లి వీరబాబు మచ్చ గురవయ్య ఏసుపోగు బాబు, బంక శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, గద్దె రామారావు, షేక్ సిలార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

# కెసిఆర్ బాటలోనే రేవంత్ సర్కార్

### బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

మధిర డిసెంబర్ 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు బిజెపి పార్టీ తరఫున పోరాటం ఆపేది లేదని ఆ పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా పెద్ద ఎత్తున రైతులు కూలీలతో తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిందని విమర్శించారు. రైతు కూలీలకు, కౌలు రైతులకు బంధు ను ఇస్తానని ప్రకటించిన ప్రభుత్వం వాటిని విస్మరించిందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ పేరుతో ప్రభుత్వం బూటకపు ప్రకటనలు చేస్తున్నదని ధైర్యం ఉంటే ప్రభుత్వ మంత్రులు బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లో కీలక భూమిక పోషిస్తున్న డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను తాను రైతు ప్రతినిధిగా ప్రశ్నిస్తే తనను ఖబర్దార్ అంటూ కొంతమంది నాయకులు ప్రకటనలు చేయడం సిగ్గుచేటని అన్నారు. తాను గల్లీ లీడర్ నేనని ప్రజల సమస్యల కోసం పోరాడేందుకు గల్లి గల్లి తిరుగుతానని కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడరని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ చెప్పు చేతల్లో నడుస్తున్నదని విమర్శించారు. కెసిఆర్ అవినీతిపై విచారణ నిర్వహించి అరెస్టు చేస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ఏడాది పాలన జరిగిన తర్వాత కూడా ఎటువంటి అవినీతి కార్యకలాపాలను బహిర్గతం చేయకపోవడం లోపాయికారి ఒప్పందాలకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరావు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, నూతక్కి నరసింహారావు, విరపనేని అప్పారావు, కుంచం కృష్ణారావు, మర్శకట్ల స్వర్ణకార్, దేవరకొండ కోటేశ్వరరావు, మినుగు శంకర్, బడిశా అర్జునరావు రవీందర్, రామకృష్ణ, కత్తి రవి సురేష్ బూత్ అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

### విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో పెనుకుల రమేష్ అనే రైతుకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందింది. వివరాల ప్రకారం.... ఎద్దు రైతు పొలంలో మేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు 80 వేల రూపాయల విలువ చేసే ఎద్దును కోల్పోవడంతో రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి చెందాడు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## అంబేద్కర్‌కు ఘననివాళి



ఎర్రుపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఎర్రుపాలెంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని నమ్మి ఆదిశగా జాతిని నడిపించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, శీలం ప్రతాప్‌రెడ్డి, అనుమోలు కృష్ణారావు, గంటా తిరుపత మ్మ, మల్లెల లక్ష్మణ్‌రావు, షేక్. ఇస్మాయిల్, తల్లపురెడ్డి నాగిరెడ్డి, జానీబాషా పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కల్గించొద్దు

ఎర్రుపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి



కల్గించకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మధిర ఏడీఏ విజయ్‌చంద్ర సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం తక్కెళ్లపాడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. రైతులు తూర్పార పట్టిన వరిధాన్యాన్ని తాలు, చెత్త, మట్టి లేకుండా తేమ 17శాతం ఉండేటట్లు చూసుకోవాలన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకొని గిట్టుబాటు ధరతోపాటు రూ.500బోనస్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయిశివ, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈవో టి.సింధూర్, సొసైటీ సీఈవో కృష్ణ, పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై సమావేశం

ఎర్రుపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

సీఎం కప్-2024 క్రీడా పోటీల్లో భాగంగా ఎర్రుపాలెం మండలస్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, యోగా, అథ్లెటిక్స్ పోటీలకు శుక్రవారం ఎంపీడీవో సురేందర్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. సురేందర్ మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ క్రీడలకు వయోపరిమితి లేదని, ఏ వయస్సు వారైనా పాల్గొనవచ్చునని తెలిపారు. వాలీబాల్ క్రీడకు 18సంవత్సరాలని 2007 తర్వాత జన్మించినవారు అర్హులని, అథ్లెటిక్స్ క్రీడలకు 14సంవత్సరాల్లోపు వారికి అలాగే 20సంవత్సరాల్లోపు వారికి, 20సంవత్సరాలు పైబడిన వారికి వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. యోగా క్రీడల్లో కూడా వేర్వేరు వయస్సు గ్రూపులకు పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ కోసం ఒక పాస్‌ఫోర్టు సైజు ఫొటో, ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్ తీసుకొని ఈనెల 7వతేదీలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు.

## బి ఆర్ అంబేద్కర్ భారతదేశ ప్రజాస్వామ్య మార్గదర్శ నిర్దేశకుడు

### బిఆర్ అంబేద్కర్ వర్ధంతిలో మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 6 ప్రభాత వార్త

అఖిలభారతవ యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారంఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు



మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య,జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కొన్ని వేల సంవత్సరాల నుండి అట్టడుగున సామాజిక స్పృహకు దూరమైన బహుజనులకు ఈ దేశంలో సామాజిక న్యాయం అందించాలని తపనతో పోరాటం చేసిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. వారు చూపిన మార్గ నిర్దేశికత్వం వల్లనే బడుగు బలహీన వర్గాల వారు రాజకీయ సామాజిక, చైతన్యం కలిగి ఉన్నారని, రిజర్వేషన్ల కొరకు కేంద్ర ప్రభుత్వం తోనే పెద్ద యుద్ధం చేశారని, ఈ దశలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా, కేంద్ర మంత్రి పదవిని సైతం త్యాగం చేసి మనకు మంచి భవిష్యత్తును ఇచ్చారని, అలాంటి వ్యక్తి ఈ దేశంలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో. వాకదాని కోటేశ్వరరావు తెల్లబోయిన రమణ, పొదిలి భూపతి రాగం బాబు కనక బండి విజయలక్ష్మి , మేడిదల తిరుపతిరావు ఫంకు మురళి, నన్నె బొయిన సాంబశివరావు మరియు తదితరులు పాల్గొన్నారు

## కొర్లబోడు తండా బిశి లో సిసి రోడ్ల పనులను ప్రారంభించిన మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్

రఘునాథపాలెం డిసెంబర్ 6 ప్రభాత వార్త

రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో ఎన్నో సంవత్సరాలు గా పెండింగ్లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణాన్ని తెలంగాణ



మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు చర్య తీసుకుని 23 లక్షల అంతర్గత సిసి రోడ్లను మంజూరు చేశారు. వారికి కొర్లబోడు తండా గ్రామ ప్రజానీకం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బానోత్ కొటేష్ నాయక్,రఘునాథ్ పాలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా చిన్నయ్య నాయక్, ధరవత్ భద్రు, బానోత్ భీమ్లా నాయక్, భూక్యా క్రిష్ణ, భూక్యా వేంగల్, దరావత్ క్రిష్ణ, మాల్సూర్,రాజా తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్

రఘునాథపాలెం ప్రభాత వార్త డిసెంబర్ 6

రఘునాథపాలెం మండల కేంద్రంలోని బాలికల హాస్టల్ ని తహసీల్దార్ లూధర్ విల్సన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల రిజిస్టర్, బియ్యం స్టాక్ రిజిస్టర్ లను, భోజన మెనూ నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మాట్లాడుతూ.. హాస్టల్లో మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్ల సౌకర్యం, నీటి సదుపాయం పరిశుభ్రతను పాటించడం వంటి విషయాలను విద్యార్థులతో చర్చించి వారి అభిప్రాయాలలో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య ఆరోగ్య సిబ్బంది సహకరించే విధానాన్ని కూడా తెలుసుకున్నారు. బాలికల భద్రత కోసం ప్రతిరోజు హాస్టల్లో ఇద్దరు రాత్రి సమయంలో ఉండాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. వారి వెంట హాస్టల్ వార్డెన్ పద్మ సిబ్బంది తదితరులు ఉన్నారు.గిర్దావర్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.



## హమాలీ కూలిపనులను అడ్డుకోవడం సరి కాదు

### రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి

### విలేకరుల సమావేశంలో ఎఫ్.సి.ఐ గోడాం హమాలీల ఆవేద

ఖమ్మం, డిసెంబర్ 6, ప్రభాత వార్త :

ఖమ్మం నగరంలోని ఎఫ్.సి.ఐ గోదాంలో గత 15 సంవత్సరాలుగా హమాలీ కూలీలుగా పనిచేస్తున్నామని, మాకు పని దొరకకుండా సి.ఐ.టి.యు నాయకులు అడ్డుకుంటున్నారని ఇది మానవత్వం కాదని, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి, హమాలీల మధ్య గొడవలు సృష్టించి అన్యాయం చేస్తున్నారని ఎఫ్.సి.ఐ గోడం హమాలీలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల





సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మంలోని ఎఫ్.సి.ఐ లో కాంట్రాక్టు, కూలీలుగా గత 15 సంవత్సరాలుగా పనిచేయుచున్నామన్నారు. ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ లో అనుబంధంగా ఉంటున్నామన్నారు. సదరు కాంట్రాక్టర్ అందరితో పాటు మాకు కూడా పనులు కల్పిస్తున్నాడని అక్కసుతో అతనిపై కక్ష కట్టి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ అర్హతలేని 30మందిని పనిలోకి తీసుకోవాలని అతనిపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా పనిచేస్తున్న మాకు దిగుమతులు జరగకుండా ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు ల మధ్య గొడవలు సృష్టిస్తూ లారీలను వేరే గోడానికి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి ఆటంకం కలిగించే విధంగా నిత్యం టెంటు వేసి ధర్నాలు చేసి కాంట్రాక్టర్ ను పనిచేయకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ఎక్కడా లేని రేట్లు ఒప్పుకోమని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ విషయంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో సమావేశం జరిగి తీర్మానం చేసుకున్నప్పటికీ దానికి కట్టుబడి ఉండకుండా బయటికు వచ్చి కాంట్రాక్టర్, హమాలీలు, కూలీల మధ్య విభేదాలు సృష్టించి మాకు అన్యాయం చేస్తున్న యర్రా శ్రీకాంత్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్లి సురేష్, రంజిత్, వీరబాబు, వీరేష్, ఏడుకొండలు, మురళీకృష్ణ, కాంట్రాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలో మట్టి లారీ పట్టివేత,,

క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 6 ప్రభాతవార్త. :

పోలీసుల తనిఖీల్లో అక్రమంగా రవాణా చేస్తున్న మట్టి లారీని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించిన వివరాలు ఇలా ఉన్నాయి, ఖానాపూర్ర హవేలీ పోలీసులు కథనం ప్రకారం శుక్రవారం బాలప్పపేట గుట్టల్లో అజ్మీర శ్రీను అనే వాహన యజమాని ఓ టిప్పర్ లారీలో మట్టి లోడ్ చేసి ఎస్ఆర్ గార్డెన్ వైపు కు తరలిస్తున్నాడు ఎలాంటి ప్రభుత్వ రవాణా నిబంధన కు విరుద్ధంగా అనుమతి పత్రాలు లేకుండా వెళ్తున్నవంటి లారీని పోలీసుల పెట్రోలింగ్ లోస్వాధీనం చేసుకున్నారు ఈ మేరకు వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు



## డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ఖమ్మం డిసెంబర్ 6 ప్రభాత వార్త :

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు డి ఎం



అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు బావి తరాలకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గం మహోన్నతమైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ రామారావు, డాక్టర్ మోత్యా సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత

ఖమ్మం/ ముదిగొండ, డిసెంబర్6, ప్రభాత వార్త :

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించినట్లు,



రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత అన్నారు. శుక్రవారం ముదిగొండ మండలం వల్లభి, చిరుమర్రి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా మేనేజర్ తనిఖీలు చేశారు. ధాన్యం కొనుగోలు పరిశీలించి, ఇప్పటి వరకు ధాన్య కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## కోటపాడులో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

రఘునాథపాలెం డిసెంబర్ 6 ప్రభాత వార్త రఘునాథపాలెం

మండలం కోటపాడు గ్రామంలో 68వ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించు కోని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారూ. ఈ సందర్భంగా... తెలంగాణ ఉద్యమకారుడు నాగుల్ మీరా మాట్లాడుతూ.... ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే, అంబేద్కర్ రాజ్యాంగం జీవనం ప్రసాదించాలడని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వాతంత్ర సమరయోధుడుగా భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి గా, స్త్రీల ఆస్తిహక్కు కొరకు పోరాడారని. గొప్ప విద్యావేత్తగా కీర్తించబడినారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగంలోని ఆర్థిక 3 షెడ్యూల్ ప్రకారమే ఏర్పడిందని, జీవిత చరమాంకంలో 1956 డిసెంబర్ 6 తేదీన తుది శ్వాస విడిచినారనీ, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ గారు మహనీయునిగా ప్రపంచ దేశాలు అబ్బురుపడేలా కీర్తిస్తున్నాయన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. నివాళులు అర్పించిన వారిలో టీ పీరయ్య, లక్ష్మీనారాయణ, తడికమల్ల బాబు, వెంకయ్య, ఉపేందర్, నరేష్, నవీన్, ఉప్పలి, యశోద, జ్యోతి, నాగమణి, భాగ్యమ్మ, రావులమ్మ, ఝాన్సీ తదితరులు పాల్గొని నివాళులు అర్పించినారు.



# అంబేద్కర్ స్ఫూర్తితో మహిళలు ముందడుగులు వేయాలి

## ప్రజా కవి , గాయకుడు జయరాజు కార్యక్రమానికి

## మిసెస్ ఇండియా రన్నర్ ఆఫ్ ఫరహా..

### ఇతర అతిథులు హాజరు

*ఖమ్మం డిసెంబర్ 6, ప్రభాత వార్త :*

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల హక్కుల సాధన కోసం , వారి సాధికారతకు అనేకా ఉద్యమాలు చేశారని ఆయన స్ఫూర్తితో మహిళలు ముందడుగులు వేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో.. రాజ్యాధికారం మహిళా రిజర్వేషన్లు బహుజన మహిళల కర్తవ్యాలు అంశంపై వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు త్రివేణి , పుణ్య శ్రీ అధ్యక్షతన సదస్సు జరిగింది. తొలుత ప్రజా కవి , గాయకుడు జయరాజు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల అభివృద్ధి కోసం తన గురువు పూలే స్ఫూర్తితో ఉద్యమించడతోపాటు రాజ్యాంగబద్ధహక్కులు మహిళలకు పురుషులతో సమానంగా కల్పించారని తెలిపారు. తరతరాలుగా మహిళల చదువులకు దూరంగా ఉంచితే పూలే మహనుభావుడు మహిళల చదువులకు జీవితాంతం పాటుపడ్డాడని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి మహిళలు తమ సాధికారత తమ రాజ్యాధికారం కోసం విప్లవత్మక అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి సలహాదారులు విజయ కుమారి మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో సగం కన్నా ఎక్కువగా మహిళా ఓటర్లే ఉన్నారని కానీ 16 లక్షల ఓటర్లకు కేవలం మహిళ ఎమ్మెల్యే ఒకరే ఉన్నారని తెలిపారు. రాబోయే కాలంలో మహిళా మణులు 120 నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలుగా గెలుపొందాలని ఆకాంక్షించారు. మహిళలు సామూహిక విజయల ద్వారానే తమ సాధికారతను సాధించగలరని , దీనికోసం ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సమితి మరో గౌరవ సలహాదారులు చల్లపల్లి స్వరూప రాణి ప్రసంగిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మహిళ హక్కుల సాధనకు అనేక ఉద్యమాలు జరిగాయని మన మన పాఠ్యాంశాలలో ఇది ఎక్కడ నమోదు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ను ఒక చట్రం లోనే బిగించారని , మహిళల హక్కుల విషయంలో అంబేద్కర్ ఉద్యమాల గురించి చోటు లేకపోవడం విచారకరమని ఈ విషయంపై అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాయనం అనంతరం సమస్యల పరిష్కారాల కోసం ఏ విధంగా ముందడుగులు వేయాలి ఏవిధంగా సాధికారత సాధ్యం అనే విషయం అవగతం అవుతుందన్నారు. గైనకాలజీ డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ స్త్రీ పురుష అనే తేడా లేకుండా మహిళలను చదువుకునేందుకు ప్రోత్సాహం అందజేయాలని , జీవితంలో స్థిరపడాలి అంటే చదువు ముఖ్యమని, చదువుతోనే విజ్ఞానం , వివేకం పెరుగుతుందని తద్వారా మహిళా సాధికారత వైపు మన అడుగులు పడతాయన్నారు. పూలే అంబేద్కర్ లాస్ఫూర్తితో మహిళల రిజర్వేషన్ అంశంలో సబ్ కోటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిసెస్ ఇండియా రన్నర్ ఆఫ్ ఫరహా మాట్లాడుతూ విద్య అనేది మహిళలకు సాధికారత కల్పించే అంశమని కేవలం విద్యుత్ తోనే సరిపుచ్చుకుండా అన్ని రంగాలలో ఎదిగితేనే మన సాధికారత సాధ్యమన్నారు. దీనికోసం మహిళలు అంబేద్కర్ స్ఫూర్తితో ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వీరనారి మనుల ఆశయా సాధన సమితి అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , లీగల్ అడ్వైజర్ షేక్ నజీమా మాట్లాడుతూ పూలే అంబేద్కర్ పర్చిన బాటలో నేటి తరం మహిళలు వీరనారి మణుల వలె మన డిమాండ్ల సాధనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటాలతో పాటు ఇతర నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేశారు . ఈ కార్యక్రమంలో కే. విజయలక్ష్మి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బానోతు భద్రు నాయక్ , ఐద్వా మండల నాయకురాలు రాణి , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , జ్యోతి , జాన్ బి ,చందు ,విజయ, లలిత, సుభద్ర, నాగేంద్ర ,అరుణ, మాధవి, ప్రియాంక, ఉష, తారా దేవి, సుజాత ,స్రుజన, రమణి, సంధ్య, చంద్రశ్రీ, జాన్సీ ,కల్పన, బుజ్జి, సుశీల , నంగారా బేరి సలహాదారులు బిపి నాయక్ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు అఖిల్, రవీందర్ నాయక్ , మురళి, వీరన్న నాయక్ , రవి తదితరులు పాల్గొన్నారు.




# ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నిబద్ధతతో పనిచేశారు

## సమర్ధవంతంగాబందోబస్తు బాధ్యతలు,,

## పోలీస్ శాఖలో హోంగార్డుల వ్యవస్థ కీలకం,,

## పోలీసులతో సమానంగా సేవలు,,

## జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్,,

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 6 ప్రభాతవార్త :*

ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో హోంగార్డులు నిబద్ధత పనిచేస్తారని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రసంశించారు, తమిళనాడు మహారాష్ట్ర కేరళ మధ్యప్రదేశ్ ఛత్తీస్గఢ్ రాష్ట్రాలు జరిగిన ఎన్నికల్లో అప్పగించిన బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు, శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరిరట మైదానంలో 62వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు నుంచి కమిషనర్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ పోలీస్ శాఖలో హోంగార్డు వ్యవస్థ చాలా కీలకమని స్పష్టం చేశారు, విధి నిర్వహణలో పోలీసులతో సమానంగా హోంగార్డులుచేస్తున్న పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇటీవల భారీ వరదల సమయంలో కూడా తమ ఇల్లు సైతం వదులుకొని వరద తాకిడి గురైన గురైన ప్రాంతాల్లో ఇబ్బందుల ఉన్న కుటుంబాల సైతం ఆదుకున్న ఘనత వారికే దక్కిందన్నారు, అంకితభావంతో సమాజ సేవలో సాధారణ విధులు నిర్వహణలో క్లిష్టత బాధ్యతలు సైతం నిర్వహిస్తూ శాంతిభద్రత లు ప్రజలకు రక్షణ కల్పించడంలో కృషి అమోఘం అన్నారు నిత్యం క్రమశిక్షణ మెరుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేయాల విధులు నిర్వహించాలని సూచించారు హోంగార్ల సంక్షేమానికి అన్ని చర్యలుచేసుకుంటున్నామని ఈ సందర్భంగా స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు ప్రధాన చేశారు పరేడ్ కమాండర్ ఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఏ నరేష్ కుమార్ అడిషనల్ డీసీపీ లా అండ్ డాక్టర్ కె ఆర్ కె ప్రసాదరావు ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి ఏసీపీ సాంబరాజు ఏఆర్ ఏసీపి లు సుశీల్ సింగ్ నరసయ్య హోంగార్డ్ ఆర్ ఐ సురేష్ శ్రీశైలం అప్పలనాయుడు తదితరు పాల్గొన్నారు



# రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం జిల్లా లెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

## ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*ఖమ్మం, డిసెంబర్ 6, ప్రభాత వార్త:*

సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న స్థానిక సారధినగర్ మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి మార్గం ప్రారంభోత్సవానికి సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం మామిళ్లగూడెం సారధినగర్ లను అనుసంధానించే రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అండర్ బ్రిడ్జ్ కి ఇరువైపుల కలెక్టర్ స్థానికులతో కలిసి తిరిగారు. ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. శనివారం రైల్వే అండర్ బ్రిడ్జ్ ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ వి. రవికుమార్, ఆర్ఐ ఎస్.కే. వహీద్, అధికారులు, తదితరులు ఉన్నారు.






# ఖమ్మం నగరంలో నంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 6 ప్రభాత వార్త*

జెడ్పి సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు మాల మహానాడు నాయకులు గుంతేటి వీరభద్రం అధ్యక్షత జరిగిన 68వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించటం జరిగింది. 68వ వర్ధంతి ఉత్సాహాన్ని పురస్కరించుకొని గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ అస్పృశ్యత అంటరానితనం నుండి యావ త్ భారతదేశం అంటరాని కులాలకు విముక్తి కల్పించిన మహాదాత బడికి గుడికి దూరం చేసిన సమాజంలో బడికి గుడికి దగ్గర చేసి లోనికి వెళ్లి చదువుకునే అవకా శం కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కుల రక్షణతో సమాజాన్ని కాపాడిన మహనీయుడు సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆధు నిక భారతదేశ వ్యవస్థాపక పితామహుడిగా కీర్తి పొందిన మహనీయుడు అలాంటి మహనీయుడు కి నివాళులర్పించడం మన జాతికి గొప్ప గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సమాజంలో మనువాద రాజ్యా ంగం ద్వారా అనిసివేయబడ్డ స్త్రీ జాతికి ఉద్యోగ భద్రత ప్రాణ రక్షణతో పాటు ప్రాథమిక హక్కులు కల్పించిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ సలహాదారులు కొరివి దయానంద్ వరద నరసింహారావు జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు పోస్టల్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ కోశాధికారి ఎజ్జు ఏలియానారమల్ల వెంకన్న నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్యపాలపాటి మిన్ను మేడికొండ అంతోని ఎర్ర గంగాధర్ బిందె రమేష్ తలారి రాధాకృష్ణ నల్లపు రమేష్ పట్టేటి ఉదయ్ చింతపల్లి వెంకటేశ్వర్లు తోపాటు జిల్లా పట్టణ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# ఆంధ్ర నుండి అనధికార ఇసుక రవాణా

## పోలీసులు స్వాధీనం చేసుకున్న డంపర్లు

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 6 ప్రభాత వార్త:*

ప్రభుత్వ ఇసుకను ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన సంఘటన ఇది ఖానాపురం హవేలీ పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, ఆంధ్ర నుండి అక్రమంగా అనధికారకంగా సాయి అనే వ్యక్తి ద్వారా దొంగతనంగా ఇసుకను తీసుకొస్తున్న క్రమంలో వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డారు మూడు ఇసుక దంపర్లనుఈ సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకొని స్టేషన్లకు తరలించారు ఈ దంపర్లు వాహనాలు గొల్లపూడి కు చెందిన వెంకటేశ్వర్లు హర్షవర్ధన్ ఖమ్మం తిరుపతిరావు తనికెళ్ల వారికి చెందిన గుర్తించి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు




# మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 6 :*
మణుగూరు మండల కేంద్రంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులు, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, బీసీ సంక్షేమ సంఘం, మాలల ఐక్య వేదిక, అసోషియేషన్ల నాయకులు, మణుగూరు మీడియా మిత్రుల ఆధ్వర్యంలో పాటు పలు మణుగూరు పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మండలంలోని సమితి సింగారం గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు



అయోధ్యాచారి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. మణుగూరు పట్టణంలో బీఆర్ఎస పార్టీ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాయడం వల్లనే అన్ని కులాల ప్రజలందరూ ఆత్మ గౌరవంతో జీవించగలుతున్నారని అన్నారు. మహనీయులు, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ధర్మ మార్గంలో అందరూ నడవాలని అన్నారు. పలు పార్టీల, కుల సంఘాల, అసోషియేషన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌ట్రాన్స్‌పోర్టు టిప్పర్ డ్రైవర్లకు ప్రోత్సాహకం అందజేయాలి

**- మణుగూరు ఏరియా పీకేసీ**

**వెల్ఫేర్ ఆఫీసర్‌కు ఐఎఫ్‌టీయూ వినతి**

*మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్06 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కోల్‌ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లకు రూ.5వేల ప్రత్యేక ప్రోత్సాహకం వెంటనే చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా పీకేసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఒంకారి బాపుకు వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియా పీకేసీ-4 నుంచి కొండాపురం సీఎస్‌పీకి కోల్‌ట్రాన్స్‌పోర్టు చేస్తున్న టిప్పర్ డ్రైవర్లకు, క్లీనర్లకు ఇప్పటివరకు కాంట్రాక్టర్ ప్రోత్సాహం రూ.5వేలు బ్యాంకు ఖాతాలో జమ చేయలేదని, అతనిపై తగుచర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, నాగేశ్వరరావు, నాగరాజు, విజయ్, కృష్ణ, యాకూబ్, జంపయ్య, పవన్, రమేష్, దుర్గారావు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మొక్కల పంపిణీ

*మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్06 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తకొడాపురం, కొమ్ముగూడెం గ్రామాల్లో మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరుఓసీ పీవో శ్రీనివాసచారి, మేనేజర్ వి.రాజేశ్వరరావు, పర్యావరణ అధికారి జె.శ్రీనివాస్, మధు, వేణు, సతీష్, విజయ్, నాసర్‌పాష, కాటబోయిన నరేష్, అర్జయ్య, కోటయ్య, సీతారాములు, సత్యం, శ్రీకాంత్, సంధ్య, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కల్లుగీత కార్మిక సంఘం ఆర్థిక సాయం

*అశ్వాపురం, డిసెంబర్ 06, ప్రభాతవార్త.*



మండల పరిధిలోని నెల్లిపాక కల్లు గీత కార్మిక సంఘం సభ్యులు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. నెల్లిపాక కల్లుగీత కార్మిక సంఘం సభ్యుడు పర్సబోయిన లక్ష్మయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో మరణించాడు. మృతుని దశదిన కర్మలకు నెల్లిపాక కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు శుక్రవారం మృతుని కుటుంబానికి పది వేల రుపాయలు ఆర్థిక సహాయం అందచేశా రు.ఈ కార్యక్రమం లో నెల్లిపాక నూతన కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు పొది శెట్టి రాములు, నూతన గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు అండెం గంగరాజు గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు చలమల కంట్లమయ్య, గౌరవ అధ్యక్షులు పొడిశే ట్టి ఖాదర్, కోశాధికారి గోపగాని సత్యనారాయణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎవరైనా ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు

**- మణుగూరు సీఐ సతీష్‌కుమార్**

*మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్06 :*



ఎవరైనాసరే ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే కొత్తక్రిమినల్ చట్టాల ప్రకారం వారిపై కఠినచర్యలు ఉంటాయని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులమీద ఎవరైనా దుసుగా ప్రవర్తించినా, దాడిచేసినా వెంటనే కేసు నమోదుచేసి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రివేళల్లో పోలీస్‌శాఖ అధికారులు మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ప్రతిరోజు వివిధ ప్రాంతాల్లో వాహనతనిఖీలు నిర్వహిస్తున్నారని, విస్తృతంగా పెట్రోలింగ్ చేస్తున్నారని, ఈ సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఎవరైనాసరే పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

**- మణుగూరులో ఐదుగురిపై కేసు నమోదు**

మణుగూరులో మద్యం మత్తులో పోలీస్ సిబ్బందిపై దాడి పాల్పడిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఎస్.సతీష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 4న రాత్రివేళలో పెట్రోలింగ్‌తో పాటు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిపై మద్యం మత్తుల్లో ఉన్న కొరివి చంద్రశేఖర్, తక్కెం గోపిచంద్, ముక్కర సాయికుమార్, చిటికెన రామకృష్ణ, నువ్వుల వంశీలు దాడికి పాల్పడారు. ఈ ఐదు గురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు ఆయన తెలిపారు.

## ప్రజల ఆరోగ్యంతో చలగాటం

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

*మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్06 :*



పేద ప్రజల ఆరోగ్యాలతో సింగరేణి అధికారులు చలగాట మాడు తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యా చారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామంలో నిర్వహించిన సీపీఐ కార్యకర్త సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి అధికారుల నిర్లక్ష్యధోరణితో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతిరోజు వందలాది బొగ్గులారీలు వెళుతుండడంతో విపరీతమైన దుమ్మూధూళి వస్తున్నాయని, దీంతో గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధుల భారినపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని దుమ్ము నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ మహిళాసమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్, కోట రమేష్, రాజబాబు, రాములు, వెంకన్న, సుజాత, రామకోటి, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఆన్లైన్ నమోదులో మండలం టాప్

**సిబ్బంది కృషి మరవలేనిది**

**ఎంపీఓ వెంకటేశ్వరరావు**

*పినపాక ప్రభాతవార్త, డిసెంబర్ 6*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,రాజకీయ, ఉపాధి,కుటుం బకుల గణన సర్వే వివరాల ఆన్లైన్ నమోదు ప్రక్రియలో జిల్లాలోనే పినపాక మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని మండల పంచాయతీ అధికారి కె వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎన్యుమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేయడం కోసం ఏర్పాటు చేసిన రైతు వేదికలో ఎంపిడివో రామకృష్ణ, తాసిల్దార్ అద్దంకి నరేష్,ఎంఈఓ నాగయ్య,డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, రెవెన్యూ సిబ్బంది ఇతర అధికారులు నిరంతరం ప్రత్యేక పర్యవేక్షణ జరిపారన్నారు. ఆన్లైన్లో ఎటువంటి తప్పులు దొరలకుండా ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లుగా ఎంపీఓ తెలియజేశారు. కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు ఆన్లైన్ నమోదుకు సహకరించినందుకు వారిని అభినందించారు.

## ఘనంగా బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

*అశ్వాపురం, డిసెంబర్ 06, ప్రభాతవార్త.*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని యువత సమాజానికి ఉపయోగ పడే విధంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఒరుగంటి మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి,మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,ఒరుగంటి రమేష్ బాబు,మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ,కందాల వెంకటరెడ్డి,శ్యామల కృష్ణారెడ్డి, లోడిగ నరసింహారావు,కంబాలపల్లి లింగయ్య,మట్టా వీరభద్రారెడ్డి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే మోహిన్,కుంజర జాన్,కలేటి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు......, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వర్ధంతిని తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, సమాజం ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు.

# అంబేద్కర్‌కు మాలమహానాడు నివాళులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

అంబేద్కర్ 68వ వర్థంతిని పురస్కరించుకుని పట్టణ మాలమహానాడు ఆధ్వర్యంలో జేకే కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్షుడు కాలే పుల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కొంత మంది అగ్రకులాల పెత్తందారులు, పెట్టుబడి దారులకు అనుకూలంగా ఆగష్టు ఒకటిన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకమని వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సుందరం, గుడా బాబురావు, పండుగ ప్రసాద్, వేమరి సాల్మన్, అబ్బూరి సునీల్, శ్రీను, దేవరాజ్ పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల ఎదుట బీఆర్ఎస్వీ నిరసన



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురుకులాలలో ఉన్న సమస్యలను పరిశీలించేందుక రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, హాస్టల్స్‌ను సందర్శిస్తున్నామని బీఆర్ఎస్వీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎన్.ఎన్.రాజు, జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వీ, ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్వీ నాయకులు గిన్నారపు రాజేశ్, సత్తాల హరికృష్ణ తెలిపారు. గురువారం పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సమస్యలను పరిశీలించేందుక వెళ్లగా తాళాలు వేసుకుని లోపలికి అనుమతించకపోవడంపై తీవ్ర అసహనానికి గురైన నాయకులు పాఠశాల ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించేందుకు వెళ్తే తాళాలు వేసుకుని రానివ్వకుండా చేయడం దూర్మర్గమన్నారు. గురుకులాల్లో, వసతి గృహాల్లో అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో 1000గురుకులాలను ప్రారంభించి అందరికీ నాణ్యమైన విద్యే లక్ష్యంగా కేసీఆర్ ముందడుగు వేస్తే నేడు కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం విద్యార్థుల చదువులను గాలికివదిలేసిందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా గురుకులాలలో, వసతి గృహాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల బాట అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



సింగరేణిలో పనిచేస్తున్న 30వేల మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ,టీయూసీఐ అనుబంధ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్‌షావళి మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 7సంవత్సరాలుగా వేతనాలు పెరగలేదని ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో కార్మికులకు విధిస్తున్న పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో కార్మికుల పక్షాన గళం విప్పాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి మల్లె వెంకటేశ్వర్లు, కన్వీనియన్స్ డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి గోపి, అలీ, ధనాల శామంత్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

గుండాల, ప్రభాతవార్త:

డాక్టర్.బీఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని బీఎస్‌పి ఆధ్వర్యంలో గుండాల లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ బీఎస్పీ సీనియర్ నాయకులు బొమ్మెర్ల రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో బీఎస్పీ పనిచేస్తుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ఆయన మరణానంతరం ఆయన స్వప్నాలను నియం చేసేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పినపాక నాయకులు యనగంటి అనిల్, తుడుందెబ్బ నాయకులు నరసింహారావు, టీఆర్ఎస్ మండల నాయకులు గడ్డం వీరన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ్రు నారాయణ, కొప్పుల సమ్మయ్య, దారకృష్ణ, ప్రగతి స్కూల్ టీచర్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం



టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండల పర్యటనలో భాగంగా ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య టేకులపల్లి మండల మాజీ ఎంపీపీ భూక్యరాధ భర్త సైదులు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ కాలుకు శస్త్ర చికిత్స చేయించుకోని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. అనంతరం గోలియా తండ పంచాయతీకి చెందిన చింతకోటయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షుడు దేవా నాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, మోకాళ్ళ పోషాలు, బండ్ల రజిని, అనంతుల వెంకన్న, దుగ్గారపు వీరభద్రం, నర్సింగ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురవ్వకుండా చదువుల్లో రాణించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవ్వకుండా చదువుల్లో రాణించాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్వాన్స్ టూర్ డైరీ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా విద్యార్థులకు, అధ్యాపకులకు ఉత్తీర్ణత సాధించేందుకు తీసుకోవాల్సిన సలహాలను, సూచనలను ఇచ్చిటన్లు తెలిపారు. వచ్చే మూడు మాసాలు చాలా కీలకమైనవని ప్రతి విద్యార్థి దురలవాట్లకు దూరంగా ఉండాలని అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. మానసిక ఒత్తిడికి గురవ్వకుండా 90 రోజులు ప్రణాళికా బద్ధంగా అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించే విధంగా చదవాలని అన్నారు. అధ్యాపకులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ చదువుపై ఆసక్తి కలిగే విధంగా చదివించాలని అన్నారు. అనంతరం అంబేద్కర్ వర్థంతిని పురస్కరించుకుని కళాశాల ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి డీఐఈవో వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి అంబేద్కర్ ఆశయాల సాధనకు ఆయన కల్పించిన రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ ప్రిన్సిపల్ నీరజ, ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పట్టణం మండలంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్ కొత్తబస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్.అంబేద్కర్‌కు సముచిత స్థానం కల్పిస్తూ తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ సచివాలయంగా నామకరణం చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ వర్ధంతి, జయంతి రోజున నివాళులు సైతం అర్పించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్‌రావు, ఎన్ఎన్.రాజు, సింధు తపస్వీ, అబ్దుల్ నభి, గిన్నారపు రాజేశ్, సాతల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి..

ఇల్లందు, డిసెంబర్ 6, ప్రభాత వార్త:

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాదిగా వివక్షకు గురైన అణగారిన వర్గాలకు దారి చూపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. మహిళలకు ఓటు హక్కు నుండి బడుగు, బలహీన, దళిత వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మానవతావాది అన్నారు. ఆరోజు రాజ్యాంగంలో అనేక హక్కులను పొందుపరచకపోయి ఉంటే నేడు అణగారిన వర్గాల జీవితాలు దుర్భరంగా ఉండేవన్నారు. ఆయన ఆయన చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, మండల రాము, అక్కిరాజు గణేష్, తాటి భిక్షం, రాంబాబు, కమల్ కోరి, నరేష్, పూనం సురేందర్, భార్గవ్, రవి, అరెం కిరణ్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, ప్రభాత వార్త :



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్, ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, బండ్ల రజిని, రసమల్ల నరసయ్య, ఇస్లావత్ రెడ్యా నాయక్, లక్కినేని శ్యాంబాబు, బోడ మంగీలాల్, రావురి సతీష్ మధు రెడ్డి, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ నుండి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మార్పు

టేకులపల్లి, ప్రభాత వార్త:

టేకులపల్లి మండలంలో సులానగర్ గ్రామంలో ఏపీజీవీ ఫీల్డ్ ఆఫీసర్స్ వీరన్న, ఉపేంద్ర, జ్యోతి, ఆధ్వర్యంలో 1జనవరి 2025 సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు పేరును తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుగా మారనున్నట్లు కళాజాత నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా కామెడీ జానపద గీతాలు, మిమిక్రీ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, మైక్రో ఫైనాన్స్, ప్రైవేట్ కంపెనీల ఫైనాన్స్, ప్రైవేట్ చిట్టీలు కోవడం వల్ల అధిక వడ్డీ చేస్తారని ప్రజలకు వివరించారు. రైతులు సకాలంలో రుణాలు కట్టి వడ్డీ రాయితీ పొందాలని, మహిళ సంఘాలలో తీసుకున్న డబ్బులు సకాలంలో చెల్లించితే సంఘాలకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయని విభూతి బ్రదర్స్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించి తెలిపారు.

# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో..అంబేద్కర్ వర్ధంతి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో బీఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని కొత్తబస్టాండ్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, ఇసుకల వెంకన్న, మాచర్ల విజయ్, మేకల రమేశ్, పోషాలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె, పిఓ





**దమ్మపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అంకంపాలెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్‌లు ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థినిల ఆటలకోసం ప్రత్యేకంగా స్థలం లేనందున ఎమ్మెల్యే జారె విషయం తెలుసుకొని అదే గ్రామానికి చెందిన వగ్గెల జనార్థన్‌రావుని సంప్రదించగా వారికి పాఠశాల పక్కన ఉన్న స్థలంలో కొంత భాగంగా విరాళంగా ఇచ్చారు. ఆ స్థలాన్ని విద్యార్థిలకోసం వినియోగంలోకి తీసుకువచ్చి ఐటిడిఎ పిఓ, స్థలదాతలతో కలిసి ఎమ్మెల్యే జారె క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. అనంతరం సమావేశం నిర్వహించి స్థలదాతను సన్మానించారు. అదే విధంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ క్రమంలో ఐటిడిఎ పిఓ, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## వ్యవసాయ కళాశాలలో అంబేద్కర్ వర్థంతి



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 06 ప్రభాతవార్త:**
స్థానిక వ్యవసాయ కళాశాలలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా మహాపరినిర్వాన్ దివస్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ఇంచార్జి డీన్ ఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జీవనం మన అందరికి ఆదర్శమని ఆయనలాగా భావి తరాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే బాధ్యత వ్యవసాయ పట్టభద్రులపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు జంబమ్మ, శ్రవణ్ కుమార్, శ్రీలత, రమేష్, జయమ్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**పెనుబల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త**
మండల పరిధిలోని కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన బైర్ల బాలాజీ (62) ఈ నెల 3వ తేది సాయంత్రం బయ్యన్నగూడెం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందినట్లు డాక్టర్లు నిర్థారించారని మృతుడి కుమారుడు బైర్ల వెంకట నర్సయ్య శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఏడు క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

**పెనుబల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త**
మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో చింతన గళ్ళ భద్రయ్య కు చెందిన పెంకుటింట్లో అదే గ్రామానికి చెందిన మిట్టపల్లి శేషగిరిరావు అనే వ్యక్తి ప్రభుత్వం వారు పంపిణీ చేస్తున్న పిడిఎస్ రైస్ ఏడు క్వింటాళ్ళు 14 సంచులలో నింపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, వీర్లపాడు మండలం జయంతి గ్రామానికి చెందిన రామారావుకు తరలించడానికి సిద్దమవుతుండగా విషయం తెలుసుకున్న అధికారులు వాటిని పట్టుకుని సదరు మిట్టపల్లి శేషగిరిరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు జరిగే ఆటోల బంద్‌ను జయప్రదం చేయండి

**రుద్రంపూర్, డిసెంటర్ 6 - ప్రభతవార్త:**
డిసెంబర్ 7న రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ బంద్ తలపెట్టడం జరిగిందని, అందులో భాగంగానే ఆటో బంద్ జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు డి వీరన్న, కుమార్ , చంద్ర శేఖర్, మల్లిఖార్జున్ ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. ఆటోలకు పోస్టర్లు, కరపత్రాలు, కార్మికులకు బ్యాడ్జీలు పెడుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు . ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసి జాయింట్ యాక్షన్ ఏర్పాటుచేసే ఈ సమ్మె ను కొనసాగిస్తున్నామని తెలిపారు. పట్టణంలో రేపు డిసెంబర్ 7న ఆటల బంద్ విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.కాంగ్రెస్ పాలనలో సంవత్సరం గడుస్తున్నప్పటికీ నేటికీ ఆటో కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ద్వారా ఆటో కార్మికులు అనేకమంది రోడ్డున పడ్డారని ఆదాయం లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వారికి ప్రత్యామ్నాయ విధానాలు చెప్పకుండా కార్మికుల పొట్టను కొట్టే పని చేసిన కాంగ్రెస్ విధానాలపై పోరాటం చేయాలన్నారు.

## కలెక్టర్ ఆదేశాలను కూడా ఖాతర్ చేయని అధికారులు

### - ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి



**పెనుబల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త**
పెనుబల్లి మండలం ఏరుగట్ల పంచాయతీ పరిధిలో దాదాపు వెయ్యి ఎకరాల్లో పండించిన వరి ధాన్యాన్ని మూడు కల్లాలు వేసి 40 రోజులు నుంచి కొనుగోలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. మూడు కల్లాలలో దాదాపు 30 నుంచి 35 లారీల ధాన్యం కొనుగోలుకు సిద్దంగా ఉంది. నాలుగు రోజుల క్రితం రైతులు వెళ్ళి జిల్లా కలెక్టర్‌ను కలిసి పరిస్థితి వివరించగా కలెక్టర్ సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీలతని పిలిపించి వెంటనే కొనుగోలు చేయమని ఆదేశించారు. కానీ ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. శుక్రవారం కల్లూరు మండల పర్యటనకు విచ్చేసిన జాతీయ కార్యవర్గ సభ్యులు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల సహ ఇంఛార్జి పొంగులేటి సుధాకరరెడ్డిని ఏరుగట్ల రైతులు కలిసి వారి గోడు వివరించగా సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పెనుబల్లి మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో ధాన్యం ఆరబోసిన కల్లాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 25 వేల బస్తాల ధాన్యం కలాల్లో ఆరబోసి సిద్దంగా ఉందని, ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితిలో రైతులు అలో లక్ష్మణా అని ఎదురుచూస్తున్నారని, కల్లాల నుంచే సివిల్ సప్లై మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడితే కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని తప్పకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. అక్కడ ఉన్న రైతులను విచారించగా స్థానిక కాంగ్రెస్ నాయకుడు తన స్వార్ధం కోసం అధికారులను పక్కదోవ పట్టించి, కొనుగోలు కాకుండా చూస్తున్నాడని వివరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బిజేపి డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షాన రైతు ఉద్యమం తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పడిగల మధుసూదన్‌రావు, ఒరుగంటి రాము, సత్యనారాయణరెడ్డి, కె. వెంకటస్వామి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## బీఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**పెనుబల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త**



మండల పరిధిలోని విఎం. బంజర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు చలమాల విఠల్‌రావు, సిపిఎం పార్టీ డివిజన్ కమిటి సభ్యుడు గాయం తిరుపతిరావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ పోతురాజు కిషోర్, నాయకులు తడికమళ్ళ చిరంజీవి, కోట ప్రసాద్, రావి రాజా, మద్దెల పుల్లయ్య, ఏసోబు, జిజ్జారపు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఐటిడిఎ పిఓ పర్యటన



**అశ్వారావుపేట రూరల్/అర్బన్, ప్రభాతవార్త:**
భద్రాచలం ఐటిడిఎ పిఓ బి రాహుల్ శుక్రవారం మండలంలోని మల్లాయిగూడెం, దిబ్బగూడెం, పండువారిగూడెం గ్రామాల్లో పర్యటించి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయ సాగు విధానంలో రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. మల్లాయిగూడెంలో సారిని కాంతమ్మ ఇంటెన్సివ్ పార్క్‌ను



పరిశీలించి ఈ ప్రకృతి వ్యవసాయం ఎందుకు చేయాలనుకున్నారు, ఫాంపాండ్ వల్ల లాభమా, పంట భూమి నష్టపోతున్నారు కదా, పంటలు వేసుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. దీనికి ఆమె సమాధానం ఇస్తూ సూపర్నేపియర్ పశుగ్రాసం వల్ల వెన్నశాతం, పాలు 3 నుండి 5 లీటర్‌లు



అధికంగా వస్తున్నాయని అన్నారు. తేనె పెట్టెలు, జీవామృతం తయారీ, సోలార్ ట్రాప్, లోకాస్ట్‌తో తయారు చేసిన ఆపిల్ సీడర్‌ను పరిశీలించారు. పండువారిగూడెంలో జీవవనరుల కేంద్రాన్ని పరిశీలించి జీవామృతం ఎన్నిలీటర్‌లు తయారు చేస్తారు, ఎంత ధరకు విక్ర ఇస్తారు, తయారీ విధానం గురించి తెలుసుకున్నారు. అదే విధంగా మిలెట్ బిస్కెట్ తయారీలను పరిశీలించారు. ఐటిడిఎ హాస్టల్స్‌కు సరఫరా చేయగలరా అని పిఓ రమాదేవిని అడిగారు. ప్రకృతి రైతులకు తన ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఎపిఓ ఉదయ్‌భాస్కర్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఎఓలు శివరామ ప్రసాద్, ఐటిడిఎ అధికారులు, వాసన్ ప్రోగ్రామ్ ఆఫీసరలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకపురంలో అంబేద్కర్ వర్థంతి

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 06 ప్రభాతవార్త:**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్థంతిని మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, సభ్యులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జక్కుల జగదీశ్వరావు, తుంపాటి కుటుంబరావు, చిన్నం జయంతి, కందమాల సంక్రు, కూరేటి చిలకారావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# తనికెళ్ళ గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి...

**కొనిజర్ల డిసెంబర్ 6 ప్రభాత వార్త :**
ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక ఉద్యమకారులు ములుక సురేష్, యువజన సంఘాల అవార్డు గ్రహీత బండారుపల్లి లక్ష్మణ్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం కొందరికి మాత్రమే కాదని అందరికి నాయకుడని తన జీవితాన్ని దేశానికి అంకితం చేసి రాజ్యాంగ రచన నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని పేదరికం



నుంచి అంటరానితనం నుంచి ఎన్నో బాధలు అనుభవించి విద్య ద్వారాఅత్యున్నత స్థానాన్ని అందుకున్న ప్రపంచ మేధావి అని, ఈ దేశానికి అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి రాజ్యాంగం కోసం సామాజిక సమ న్యాయం కోసం ముసాయిదా కమిటీ చైర్మన్గా సమ పరితపించిన స్వాతంత్ర భారత దేశపు ప్రథమ న్యాయశాఖ మంత్రిగా కొనసాగిన గొప్ప మేధావి అని ఆయన చూపిన సమానత్వం అనే మార్గంలో పయనించాలని కోరినారు . ఈ కార్యక్రమంలో తనికెళ్ల గ్రామ మాజీ ఏడవ వార్డు మెంబర్ కొర్ల కంటి రవికుమార్, మాజీ 12వ వార్డు మెంబర్ చావా భాస్కరరావు, లెక్చరర్ ఇరుమల్ల లాలయ్య, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రాజారత్నం, తనికెళ్ల గ్రామ సిపిఐ పార్టీ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు, తనికెళ్ల గ్రామ కాలనీవాసులు తగరం ప్రభాకర్, గొడ్ల మధుబాబు, కొర్ల కంటి రాంబాబు, కొర్ల కంటి కోటేశ్వరరావు, బండారుపల్లి నరేష్, కంచర్ల జయరాజు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు సైదులు ఘన నివాళులర్పించారు.

# పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**వైరా, డిసెంబర్06,ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వివిధ రకాలైన వృత్తులు ద్వారా తమ జీవనోపాధికి ఉపయోగపడే ఉపకరణాలు అందించడం చాలా సంతోషదాయకం అభినందనీయమని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన వైరాలో జరిగిన కార్యక్రమంలో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ద్వారా వ్యవస్థాపక అధ్యక్షుడు చిత్తలూరు శ్రీనివాసరావు, సతీమణి డాక్టర్ నాగసుధ దంపతుల కుమారుడు అకిల్, మిరియంల స్టేజ్ సెలబ్రేషన్స్ పురస్కరించుకొని 110 సేవా కార్యక్రమాలు చేయడం అమెరికాలో స్థిరపడినపనపటికి సొంత ఊరును గుర్తుంచుకొని తన మాతృభూమిలో జీవిస్తున్న నిరుపేదలు సహాయం అందించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. మధు విద్యాలయాల సంస్థ చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు అకిల్ మిరియంల స్టేజ్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందజేశారు. చిత్తలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ స్థాపించిన ప్రధాన ఉద్దేశ్యం తమ జీవనోపాధికి ఇబ్బందిపడుతున్న నిరుపేదలకు సహాయం అందించడం తద్వారా వారు భవిష్యత్తుకు చక్కని మార్గం ఏర్పరచుకోవాలని తెలియజేశారు. ఈ





కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన రూ.35వేలు విలువ చేసే యూనిఫామ్స్ వైరా ప్రాథమిక వ 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇస్తున్న మాదిరిగా రూ.1.15లక్షలు విలువ చేసే బాలవికాస్ ఉపకార వేతనాలు రూపేనా ఆర్థిక సహాయం వంద మంది విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన వ్రాత సామాగ్రి 14 మంది రైతులకు పవర్ స్ప్రేయర్లు, 8మంది రైతులకు పట్టాలు, 40 మంది యువత, వికలాంగులకు కుట్టుమిషన్లు, ముగ్గురు వికలాంగులకు బట్టల షాప్ నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి 16 మంది కిరాణా దుకాణం నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి నలుగురికి ఫ్యాన్సీ షాపు నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి ఆరుగురు నిరుపేదలకు నిత్యవసర సరుకులు రెండు పాఠశాలలకు బెల్ట్స్ పంపిణీ, నిరుపేద విద్యార్థులు మెడిసిన్ సీటు సాధించిన సందర్భంగా రూ.10వేలు నగదు అందజేయగా మొత్తం రూ.11లక్షలు విలువ చేసే సామాగ్రి పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు, డాక్టర్ నాగసుధ, అకిల్, మిరియం ఉపాధ్యక్షులు చౌడవరపు బదరీనారాయణ, కార్యదర్శి కవితరాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెనుగొండ ఉపేంద్రరావు, ఏబుల్ ఇండియా ప్రతినిధి జోజు, ఖమ్మం స్కిల్ ఫౌండేషన్ డైరెక్టర్ రాంబాబు, సాయికిరణ్, మిట్టపల్లి భాస్కర్, హిమబిందు, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణయ్య, సూరి, ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్, డిఎన్ఎఫ్, లయన్స్ సంస్థల సభ్యులు తదితరులు పాల్గొని కాబోయే జంటకు అభినందనలు తెలియజేశారు.

# నేటి ఆటోల బంద్‌ను జయప్రదం చేయండి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం వలన నష్టపోతున్న ఆటోడ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు నిర్వహించతలపెట్టిన ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో,మోటార్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి నాగేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తబస్టాండ్ అడ్డావద్ద ప్రచార పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోడ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లకు సంవత్సరానికి రూ.15వేలు ఇవ్వాలని సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని 2019 వాహనాల చట్టాన్ని రద్దు చేయాలనే తదితర డిమాండ్లతో బంద్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈబంద్‌లో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరాటి వెంకటేశ్వర్లు, ఎల్.ధనంజయ్, సాదిక్, రెహామాన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి...



**కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**
రైతులు పండించిన వరి ధాన్యాన్ను అందుబాటులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరలను,ప్రోత్సాహకంగా అందిస్తున్న బోనస్‌ను పొందాలని ఏవో బి.తారాదేవి కోరారు.కామేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు.కొనుగోలు ప్రక్రియను సొసైటీ సీఈవో గాదె నాగయ్యను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సక్రు నాయక్, రైతులు అజ్మీర అర్జున్, అజ్మీర మంగీలాల్, అజ్మీర బాబు, అజ్మీర బద్రు,గాదె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# కారేపల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**కారేపల్లి, డిసెంబర్ 6: ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత బాబురావు వర్ధంతి అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కారేపల్లి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్ననాటి నుంచి కుటుంబం నుంచి ఏర్పడిన క్రమశిక్షణతో, సామాజిక స్పృహతో మెలిగాడు అన్నారు. అటువంటి సామాజిక స్పృహతోనే హేతువాద భావాలు అందిపుచ్చుకొని కుల నిర్మూలనకు కంకణం కట్టుకున్నాడన్నారు బహుజన రాజ్యాధికారం దిశగా అంబేద్కర్ ఆశయాలు సాగాయని అన్నారు. ప్రజలకు హక్కులు కల్పించి నేడు అన్ని రంగాలలో బహుజనులు తమ యొక్క ఉనికిని చాటే విధంగా రాజ్యాంగాన్ని రాశాడన్నారు. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని, అటువంటి వ్యక్తిని చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ సోమందుల నాగరాజు, గౌరవ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, కమిటీ సభ్యులు ఆదేర్ల రామారావు, దానబోయిన సమ్మయ్య, నందనూరి నరేష్, తొగర శ్రీను, తడికమళ్ళ నరేష్, దబ్బుడం సమ్మయ్య, ఆదేర్ల రాములు, పప్పుల నిర్మల, పలు పార్టీల నాయకులు సురేందర్ మనియార్, పగడాల మంజుల, మేదరి టోనీ, ఎస్.కె గౌసుద్దిన్, షేక్ మాజీద్ పాషా, ఆదెర్ల ఉపేందర్, ఎండి అని, మైపా పీరయ్య, నాగరాజు, సోమందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి బిఆర్ అంబేద్కర్

**కారేపల్లి,డిసెంబర్ 06 ప్రభాతవార్త**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



వేడుకలను హోలియ దాసరి అంబేద్కర్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. భారతదేశంలో నేడు ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగుతుందంటే దానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సోమందుల నాగరాజు, ఉపాధ్యక్షులు దానబోయిన సమ్మయ్య, కార్యదర్శి ఆదెర్ల రామారావు, హోలియాదాసరి కుల పెద్దలు, అంబేద్కర్ సంఘం సభ్యులు దానబోయిన యాదగిరి, దానబోయిన పెద్ద సమ్మయ్య, టంటం శ్రీను, రావుల వేణుగోపాల్, తెలకలపల్లి సాలయ్య, టంటం వెంకన్న, రావుల వెంకటేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు

**వైరా, డిసెంబర్06,ప్రభాతవార్త:**
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్‌లో ఉన్న విగ్రహానికి లయన్స్ సభ్యులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆరర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విలువలను కాపాడుతున్నారని ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదని ఎంత గొప్పగా జీవించే మనదే ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, చింతోజు నాగేశ్వరరావు, వజినేపల్లి చక్రవర్తి, మిట్టపల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి ఆరోపణలు చేస్తారా..?

## పదేళ్ళలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటి..?- ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆగ్రహం



*తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

పది సంవత్సరాల్లో చేయలేని పనులను ఏడాదిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తుండగా ప్రతిపక్షాలు కళ్ళుండి చూడలేని కబోదిలా వ్యవహరిస్తున్నారని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో వంద మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన అనంతరం తహశీల్దార్ ఏ. వనజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు వాగ్దానం చేసి నాలుగు వాగ్దానాలను పూర్తిగా అమలుచేసి, రెండు లక్షల్లోపు ఋణాలను 80 శాతం మంది లబ్దిదారుల ఖాతాల్లో జమచేయగా సాంకేతిక కారణాలతో కొంత మంది ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని, దీంతో ప్రతిపక్షాలు తమ మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకం అని భావించి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం వలన ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల ప్రారంభం నాడే యూనిఫాం, పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోగా ఏడాదిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, త్వరలో మరో 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయనుందని గుర్తు చేశారు. రైతుల కళ్ళలో ఆనందం చూడటమే లక్ష్యంగా ముఖ్యమంత్రితో పాటు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, తాము తీవ్రంగా శ్రమిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ప్రజలు తమను ఆశీర్వదించాలని కోరారు.

### తులం బంగారం ఇవ్వరా..?

ఎమ్మెల్యేను ప్రశ్నించిన ఓ మహిళ...

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో భాగంగా ఓ మహిళ తులం బంగారం ఇవ్వరా.. అని ఎమ్మెల్యే రాగమయిని ప్రశ్నించగా.. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పు చేసిందని, వాటికి వడ్డీ చెల్లించడమే సరిపోతుందని, అప్పులు చెల్లించడం పూర్తయ్యాక లబ్దిదారులకు తులం బంగారం కూడా ఇస్తామని, అప్పటి వరకు వేచి చూడాలని లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ ఏ. వనజ, ఎంపిడిఓ. ఎం.చంద్రమౌళి మాట్లాడుతూ నియోజకవర్గ ఆడబిడ్డగా ఉన్న ఎమ్మెల్యే రాగమయి, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషిచేస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పి డిఈఈ శ్రీనివాసరావు, ఎస్సై బి. కొండలరావు, నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, రాయల రాము, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, గణేశుల రవి, కోసూరి వెంకటేశ్వర్లు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



*తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన పొట్టేటి బ్రహ్మారెడ్డి, వారాల అజయ్, డి. రవీంద్రలను సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో యువజన కాంగ్రెస్‌ను పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి రవి,కటికి కిరన్,తాళ్ల జోసెఫ్,మీర్జా మైబ్ పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన కల్పించండి



*తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

పామాయల్ సాగుపై రైతులకు అవగాహన పెంపొందించడం కోసం మండలంలో వ్యవసాయ అధికారులు కృషిచేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి. పుల్లయ్య కోరారు. శుక్రవారం మల్లారం రైతు వేదికలో ఏఓ ఎం.డి. తాజుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఏఈఓల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ రైతులను ప్రోత్సహించడం కోసం కృషిచేస్తుందని, అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్ క్రింద పామాయిల్ శాంపిల్స్ త్వరగా పూర్తి చేసే కార్యక్రమంలో నిమఘ్నం కావాలన్నారు. సీడ్ ప్రొడక్షన్ క్రింద మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకోవాలని కోరారు.

## వంగూరి మోసయ్యకు నివాళులర్పించిన మాదినేని



*తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

తల్లాడ మండలం, నూతనకల్‌లో సిపిఎం సానుభూతిపరుడు వంగూరి మోసయ్య అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్ మోసయ్య పార్ధీవదేహాన్ని సందర్శించి, జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, కళ్యాణపు కృష్ణయ్య, దారెల్లి కృష్ణయ్య, వంగూరి కిరణ్, నరసింహారావు, గొడ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చకాయల రాఘవులుకు నివాళులు



*తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ పుచ్చకాయల రాఘవులు అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు రాఘవులు పార్ధీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డా చిన్నశ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, మాగం వెంకటేశ్వర్లు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



*సత్తుపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ఆధ్వర్యంలో శుక్రవారం



ఘనంగా జరిగాయి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని పేద బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం కృషి చేసిన మహానీయుడు బిఆర్ అంబేద్కర్ అని ఆమె అన్నారు క్యాంప్ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సత్తుపల్లి మున్సిపాలిటీలో పనిచేసే శానిటేషన్ వర్కర్లకు బియ్యం నిత్యవసర సరుకులు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదగా అందజేయడం జరిగింది వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కౌన్సిలర్లు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతిమండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు గాదే చెన్నారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగాల్ల కృష్ణయ్య చల్లగాల్లనరసింహారావు ఉడత నేన అప్పారావు దొడ్డ శ్రీనివాసరావు పింగళి శామ్యూల్ ఎండి కమల్ భాష పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## బ్రాండ్ డీల్స్ కిడ్స్ వేర్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే



*సత్తుపల్లి డిసెంబర్ 6 ప్రభాత్ వార్త*

సత్తుపల్లి పట్టణంలోని పట్టణంలోని లలిత కుమార్ హాస్పిటల్ వీధిలో సయ్యద్ అదిల్ వారు నూతనంగా ఏర్పాటుచేసిన బ్రాండ్ డీల్స్ కిడ్స్ వేర్ షాప్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు శుక్రవారం ప్రారంభించారు ఎమ్మెల్యే ఆమె వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు గాదె చెన్నారావు కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు కమల్ పాషా కౌన్సిలర్లు పలువురు హాజరైన వారిలో ఉన్నారు

## ఇరుముడితో శబరిమలైకి తరలి వెళ్ళిన అయ్యప్పలు

కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



40 రోజులు కఠోర దీక్ష చేపట్టిన అయ్యప్ప దీక్ష స్వాములు శుక్రవారం శబరి క్షేత్రానికి తరలి వెళ్లారు.కామేపల్లి ఎంపీ సెంటర్‌లోని మహంకాళి వినయ్ కుమార్‌తో పాటు మరికొందరు అయ్యప్ప స్వాములు స్థానిక బాలా త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో సాంబ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని వెళ్ళారు.ఈ కార్యక్రమంలో మహంకాళి రామనరసింహం గుప్తా, తంగేళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, రవి స్వామి, ఉపేందర్ స్వామి, వెంకటేశ్వర్లు,నాగుబండి హన్మంతరావు, నాగుబండి శ్రీనివాసరావు,కోటగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీవీబీ ఇక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు

కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:




నూతన సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లు తెలంగాణ గ్రామీణ బ్యాంకులుగా మారనున్నాయి.ఈ మేరకు ఇటీవల అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి.దీంతో రాష్ట్రంలోని 493బ్యాంకు శాఖలు టీజీబీ పేరుతో తమ కార్యకలాపాలు కొనసాగిస్తాయి.ఈ విలీన ప్రక్రియలో భాగంగా ఈ నెల 28 నుండి 31 వరకు అన్ని శాఖల్లోని బ్యాంకింగ్ సేవలు ఆన్‌లైన్ లావాదేవీలు (యూపిఐ) ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్ మొదలైనవి).విలీన ప్రక్రియలో తలెత్తే సాంకేతిక కారణాల వల్ల సేవలు అందుబాటులో ఉండకపోవచ్చునని అధికారులు సూచిస్తున్నారు.విలువైన ఖాతాదారులకు ఆ సమయంలో జరిగే సాంకేతిక సమస్యల వల్ల జరిగే అసౌకర్యాన్ని అధిగమించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా తమ లావాదేవీలను ముందస్తు ప్రణాళికలతో జరుపుకోవాలని సూచించారు.ఖాతాదారులకు ముందు ముందు అత్యుత్తమ సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కామేపల్లి బ్రాంచ్ అధికారులు మనోజ్,వెంకటరెడ్డి శుక్రవారం వెల్లడించారు.

## రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్తలింగాల ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా॥ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రపంచ దేశాలు పర్యటించి స్థితిగతులు తెలుసుకొని దళితులు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహా గొప్ప వ్యక్తి డా॥ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతులక్ష్మయ్య, బొడ్డు సునీత లక్ష్మీనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్డ వేణు, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలోతు ప్రేమ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు,మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, కామేపల్లి గ్రామ శాఖ అద్యక్షులు భూక్యా సీతారాములు, బి.సుమన్ నాయక్, నాయకులు ఎడ్లపల్లి బాబు, కమటం వెంకటేశ్వర్లు, రాయల విజయ్, హెచ్ బ్రహ్మం, పండగ కోటేశ్వరరావు, గోపి, సత్యనారాయణ, పాస్టర్ దొడ్డిగర్ల ప్రభుదాసు, ఇట్ట రాములు, కృష్ణ, బాబు నాయక్, పగిడిపల్లి కాటయ్య, హెచ్.సుధాకర్, ఎరుకుల రమేష్, హెచ్.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్లకు శంకుస్థాపన చేసిన ఏఎంసి చైర్మన్



నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

మూటాపురం గ్రామం నందు ఎన్ఆర్ఇజిఎస్ క్రింద మంజూరైన రూ.25లక్షలు వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లకు శుక్రవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మూటాపురం గ్రామ కాంగ్రేస్ నాయకులు గడిమళ్ళ మధు, బొల్లినేని వెంకటేశ్వర్లు, నంబూరి ప్రసాదు, మాలోత్ రంగా, ఏలూరి సురేష్, ఏలూరి హనుమంతరావు, శ్యామలేటి వీరబాబు, భూక్య వెంకటరాములు, నంబూరి వెంకటేశ్వర్లు, కట్టా రాజేష్ , చావా రమేష్ ఏలూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

ప్రజా వ్యతిరేక కాంగ్రేస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిజేపి పార్టీ కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రేస్ గ్యారెంటీల గారడి, ఆరు అబద్దాలు...66మోసాల పేరిట బిజేపి పార్టీ రూపొందించిన చార్జ్‌షీట్ కరపత్రాలను వారు పంపిణీ చేస్తూ కాంగ్రేస్ ప్రభుత్వ అసమర్ధ విధానాలను గ్రామాలలో ప్రచారం చేస్తూ వారు బైక్ ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా నాయకులు భవనాసి దుర్గారావు, మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్,షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు ఇస్లావత్ నాగేశ్వరరావు, పురాణం దివాకర్, నాగాచారీ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మీకంగా సందర్శించిన ఆర్టీవో




కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయాన్ని ఖమ్మం ఆర్టీవో నర్సింహారావు శుక్రవారం ఆకస్మీకంగా సందర్శించారు.ఈ సందర్భంగా కార్యాలయం నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రజలకు ముఖ్యంగా రైతులకు అందజేస్తున్న రెవిన్యూ సేవలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.రికార్డులు,రిజిష్టర్‌లను కూడా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రెవిన్యూ సేవలను మరింత వేగవంతంగా అందించాలని కోరారు.ప్రజలు, రైతులు రెవిన్యూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, డిప్యూటీ తహాశీల్దార్ రఫీ, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌లు విజయ, సక్రు నాయక్, సీనియర్ అసిస్టెంట్ గుర్రం జ్యోతి, ఏఎస్‌వో ఎం.నాగార్జున, రెవిన్యూ సిబ్బంది ఆనంద్‌మోహన్ చక్రవర్తి,మోసం రవికుమార్,జర్పుల బావ్‌సింగ్,జర్పుల మధన్‌లాల్,ఆంజనేయులు,మాలపోలు రమేష్,కన్నమాల శ్రీనివాసరావు,రాజు,సారయ్య తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఇతర ముఖ్యనాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ అంబేద్కర్ జీవితంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చెప్పారు. దళిత, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు బాజా నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు, దేవరశెట్టి లక్ష్మణరావు, ఖమ్మం కాంతారావు, పగిడికత్తుల వెంకటేష్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముజ్జుగూడెం గ్రామం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా గ్రామం లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహంకు ఆగ్రామ మాజీ సర్పంచ్, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

దళిత, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. దళిత, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన మహనేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ సెక్రటరి వి.నాగేశ్వరి, వ్యవసాయ మార్కెట్ డైరక్టర్‌లు చిట్టూరి అచ్చయ్య, సూరపనేని రవి, మండల కాంగ్రేస్ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, అయితనబోయిన శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ ఉద్యోగులు, సిబ్బంది, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

# పత్రికలపై కాంట్రాక్టర్ గుమాస్తా చిందులు

**డ్రైయిన్ గోడ కూలినదానిపై రుసరుసలు**
**మీరేదో ఆశించి ఫొటోలు తీస్తారంటూ వ్యంగ్య వాఖ్యలు**
**సాంకేతిక కారణాల చేత దాన్ని మేమే తొలగించామన్న డిఈఈ**

**అశ్వారావుపేట రూరల్-(ప్రభాతవార్త**

భద్రాచలం రోడ్‌లోని సివిల్ పనులపై కొద్దిరోజులుగా ప్రభాతవార్త పలు కథనాలను అందిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో స్థానిక ఒడిసా ధాబా సమీపంలో నిర్మించబడిన డ్రైయిన్ గోడల్లోని దాదాపు ఐదారు మీటర్ల కాంక్రీట్ ముక్క కూలి ఉండటాన్ని గమనించిన ప్రభాతవార్త బృందం దాన్ని చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. సరే అలా ఎందుకు జరిగిందనే విషయంలో మేం తొందరపడి నాణ్యతా లోపాలతో విరిగిపడ్డదని ఎప్పుడూ అనము. పూర్వాపరాలను సమీకరించుకున్నాకే అందుకు సంబంధించిన వివరాలను పాఠకులకు అందిస్తాం. కానీ మేం ఫొటోలు తీస్తున్న సమయంలో అక్కడున్న కాంట్రాక్టర్ గుమాస్తా ఒకరు అదుపుతప్పి మాట్లాడటం మాత్రం నిజంగా వారి తెంపరితనమే. "మీరెందుకు



ఫొటోలు తీస్తా_రో మాకు తెలుసు-గత రెండు రోజులుగా వార్తలు రాస్తున్నది నువ్వేనా" అంటూ కాస్త హద్దుమీరారు. ఐతే ఆ గుమాస్తా అలా అనే మనిషి కాదని ఆర్‌అండ్‌బి అధికారులు కొందరు మీ ఆర్‌అండ్‌బి పనులకు సంబంధించి మేమెప్పుడైనా మీదగ్గరికి వచ్చామా ? మమ్మల్ని మీరు ఎప్పుడైనా చూశారా ? తప్పు అలా తొందరపడితే మీకు ఇబ్బంది. ఈ డ్రెయిన్ పనులన్నీ సంపూర్ణనాణ్యతతో ఉండే ఫర్వాలేదు. ఎక్కడ ఏ లోపం జరిగినా ఏళ్ళ తరబడి జనం మిమ్మల్ని తిట్టుకుంటారు. పత్రికలకు ఇది ఏరోజైనా అవకాశమే. ఈ చిన్న విషయాన్ని ఎందుకు మరచిపోతున్నారు. ఇంత పెద్ద పనులమీద ఏవోఓ లోపాలు సహజం. వాటిని సరిచేసుకుంటూ ముందుకు వెళ్ళాలి తప్పదు. సరే అసలు విషయాన్ని వద్దాం. డ్రెయిన్ కట్టి వారం తిర్కముందే గోడ కూలినది వాస్తవం. ఇందుకు సహజంగానే రెండు వాదనలు ఉన్నాయి. మట్టి తొక్కేసినందుకే ఇలా జరిగిందంటారు కొందరు. సాంకేతిక కారణాలతో ఆర్అండ్‌బినే తీసేశారనేది అధికారిక వాదన. సాయంత్రం 6గంటల సమయంలో ఈముక్కని మళ్ళీ పోయడానికి ప్రయత్నించినప్పుడు సెంట్రింగ్ షీట్లు మళ్ళీ మొరాయించాయి. చివరికి ఏదోలా దాన్ని ఎలాగూ జాయింట్ చేస్తారు.

**సాంకేతిక కారణాలతోనే తీయాల్సి వచ్చింది : డిఇఇ శ్రీనివాస్**

దీనిపై అశ్వారావుపేట ఆర అండ్‌బి డిఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ తాను స్వయంగా తనిఖీచేస్తున్నప్పుడు ఈ ప్రదేశంలో కొంత సాంకేతిక సమస్యను గుర్తించానన్నారు. అందుకనే దీన్ని సరిచేయమని తానే స్వయంగా ఆదేశించిన మీదట ఆ ముక్కని తొలగించి తిరిగి నిర్మాణం చేపడుతున్నారని వివరించారు. నాణ్యత విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని పునరుద్ఘటించారు. తమ సిబ్బంది అనుక్షణం పర్యవేక్షిస్తున్నదని, ఎక్కడైనా ఏదేని లోపాలుంటే తన దృష్టికి తేవాలని ఆయన పట్టణ ప్రజలకు సూచించారు.

## సరిహద్దులో రణరంగం

**జీడిపల్లి బేస్ క్యాంపుపై నక్సల్ మెరుపుదాడి**
**ముగ్గురు జవాన్లకు గాయాలు**

**చర్ల : డిసెంబర్ 06, ప్రభాతవార్త :**


తెలంగాణా ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంప్ పై గురువారం రాత్రి మావోయిస్టులు మెరుపు దాడికి దిగారు.సుమారు రాత్రి పది గంటల నుండి అర్ధరాత్రి వరకు నక్సల్స్ భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. బీజాపూర్ జిల్లాలోని పామేడ్ పోలీస్ స్టేషన్ కు ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో వారంరోజుల క్రితం రెండు బేస్ క్యాంపుల నిర్మాణాలను చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపట్టింది.తెలంగాణా చత్తీస్‌గఢ్ మావోయిస్టు లకు మంచి పట్టున్న ప్రాంతంలో బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపడితే తమ ఉనికికే ప్రమాదం అని భావించిన నక్సల్స్ వాటిని ఎదుర్కునేందుకు వ్యూహాలు పన్నారు.అయితే బేస్ క్యాంపుల నిర్మాణ సమయంలో అటవి ప్రాంతంలో డిఆర్జీ ఎస్టీఫ్ బలగాలు పెద్దెత్తున దండకారణ్యంలో పాగా వేసి మావోయిస్టుల కోసం విశృత సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.బలగాల మోహరింపు అధికంగా ఉండటంలో అదును కోసం వేచి చూసిన మావోయిస్టులు ఒక్కసారిగా జిడి పల్లి ఏర్పాటు చేసిన రెండవ క్యాంపు పై మెరుపు దాడికి దిగారు.దీంతో ఇరువురి మధ్య కొద్ది సేపు ఎదురుకాల్పులు జరిగాయి.మావోలు జరిపిన దాడిలో ముగ్గురు జవాన్లకు గాయాలు అయ్యాయి.కాల్పులు జరిగిన సమయంలో చత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు సిఆర్‌పి ఎఫ్ డిఐజి సూరజ్‌పాల్ వర్మ, సిఆర్‌పిఎఫ్ 228వ బెటాలియన్ కమాండెంట్ లతీఫ్ కుమార్ సాహు, పలువురు పోలీసు అధికారులు అక్కడే ఉండటం గమనార్హం..

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఆడబిడ్డకు, వైద్యానికి అందించే ఆర్థికసాయం స్వాగతించే పథకాలు**
**- రూ.2.15 కోట్ల విలువ చేసే కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందజేత**
**- రూ.40.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**
**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 6 – ప్రభతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదవర్గాల సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు లబ్దిదారులకు సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం మున్సిపాలిటీ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 215మంది లబ్దిదారులు రూ. 2.15కోట్ల విలువచేసే కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను, అదేవిధంగా 110 మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ కుంచి మంజూరైన రూ. 40.50లక్షల విలువచేసే చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అందజేశారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ఆడబిడ్డలు ఉన్న పేద




కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందని, ఆడపిల్లలకు వివాహం చేయడం భారంగా మారుతున్న ప్రస్తుత రోజుల్లో ఈ పథకం తల్లిదండ్రులకు ధైర్యాన్ని అందిస్తుందన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు తులం బంగారం పాత, కొత్త లబ్దిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితిలో వైద్యం చేయించుకున్న తర్వాత అందించే సిఎం రిలీఫ్ ఫండ్ పరిమితిని ఎత్తివేసి పూర్తిస్థాయిలో చేసిన ఖర్చును అందించాలని కోరారు. కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ అదేవిధంగా సిఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తుల్లో సాంకేతిక సమస్యల వల్ల చాలా జాప్యం జరుగుతోందని దీని అధిగమించే చర్యలకు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, ఆస్పత్రి యాజమాన్యాలు పూనుకువాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధు, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ శేషాంజన్ స్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ ధర్మరాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆహారంలో విషం ఇచ్చి చంపారు

**చల్పాక ఘటనపై స్పందించిన మావోయిస్టులు**
**అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదల**

**చర్ల : డిసెంబర్ 6 , ప్రభాతవార్త**



చల్పాక వద్ద జరుగిన ఎన్ కౌంటర్ మావోయిస్టు పార్టీ స్పందించింది. ఈ మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరిట గురువారం రాత్రి పత్రికలకు లేఖ విడుదల చేసారు. ద్రోహి ఇచ్చిన సమాచారంతో డిసెంబర్ ఒకటినవ ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండలం చల్పాక గ్రామ పంచాయితీ అడవుల్లో పోల్ కమ్మ వాగు వద్ద తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు ఏడుగురి విప్లవకారులకు విషమిచ్చి అతి కిరాతంగా చంపారని తెలిపారు. నవంబర్ 30వ తేదీ సాయంత్రం ఏడుగురితో వున్న మా దళం చల్పాక పంచాయితీలో వున్న వలస ఆదివాసీ గ్రామాన్ని కలిసి నమ్మిన వ్యక్తికి తినడానికి భోజనాలు ఏర్పాటు చేయమని చెప్పారని ముందుగానే పోలీసులకు అప్రోవర్ గా మారిన ఇన్ఫార్మర్ ద్వారా భోజనంలో విషం ఇచ్చి స్పృహం కోల్పోయే లాగా చేశారు. స్పృహా కోల్పోయిన కామ్రేడ్స్ ను పట్టుకుని చిత్రహింసలు పెట్టి తెల్లవారుఝామున నాలుగు గంటల సమయంలో పట్టుకొని కాల్చి చంపారు. శతృవు మో సపూరిత పథకంలో చిక్కి అమూల్యమైన కామ్రేడ్స్ కురుసం మంగు ఆలియాస్ పాపన్న బద్రు (తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు), ఏగోలపు మల్ల య్య(మధు, కోటి జెఎండబ్ల్యూపీ డివిజన్ కమిటీ సభ్యుడు), ముచాకీ అందాల్ కరుణాకర్ (ఇల్లెందు నర్సంపేట్ ఏరియా కమిటి సభ్యుడు) ముచాకీ బూమే ఆలియాస్ జమున (ఏరియా కమిటీ సభ్యురాలు) పూనెం చోటు కిశోర్( రీజినల్ కంపెనీ 2 మొదటి ప్లటూన్ పార్టీ కమిటి సభ్యుడు) కర్తం కామాల్ (రీజినల్ కంపెనీ2లోని రెండవ ప్లటూన్ సభ్యుడు), కా. జైసింగ్ (ఏటూర్ నాగారం మహదేవ్ పూర్ ఏరియా దళం సభ్యుడు)లు ప్రాణాలర్పించారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరకులకు పేరు పేరున తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నది.కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన పాశవిక హత్యకాండను తీవ్రంగా ఖండిస్తూ డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్త బంద్ కు పిలుపునిస్తున్నది. యావత్ తెలంగాణ ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యాలయాలు తదితర వ్యాపార సంస్థలు బందును పాటించి జయప్రదం చేయాలని కోరుతున్నది. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్తి బాధ్యత వహించాలని ఘటనపై న్యాయ విచారణ జరిపి బాధ్యులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేట్లకు అత్యంత విశ్వాసంగా కొమ్ముకాస్తుంది. వారి లాభా లకోసమే దోపిడి విధానాలను అమలు చేస్తున్నది. అందులో భాగంగానే ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డంకిగా మారిన ప్రజా ఉద్యమాలను అణిచివేయడానికి ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు పార్టీని, పార్టీ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఆపరేషన్ కగార్ ను కొనసాగిస్తున్నారు. దామెరతోగు, రఘునాథపాలెం, పోల్ కమ్మ వాగు వంటి వరుస ఎన్ కౌంటర్ల పేరుతో హత్యలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్న ఈ పాశవిక దాడులను ప్రజలు, ప్రజా స్వామిక వాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని కోరుతున్నాము.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**జిల్లా సహకార అధికారి గంగాధర్**
**ధాన్య కొనుగోలు కేంద్ర తనిఖీ చేసిన సహకార అధికారి**

**ఖమ్మం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**



ధాన్య కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా సహకార అధికారి గంగాధర్ అన్నారు. శుక్రవారం సహకార అధికారి, ముదిగొండ మండలం మేడిపల్లి, సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ ల ద్వారా ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్ల పరిశీలించి, ఇంతవరకు ఎంత మంది రైతుల వద్ద ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంతమందికి చెల్లింపులు చేసింది, రోజువారి కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడి, సమస్యల గురించి అడిగారు. చెత్త, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించారు. కొనుగోలు ధాన్యాన్ని 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# స్థానిక ఎన్నికల సమరానికి అధికారుల ఏర్పాట్లు

**ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికలు?**

*కారేపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త*

స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీలు ఎంపీపీ లకు ఎన్నికలకు సంబంధించి మండల అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు కనుగుణంగా ఆయా గ్రామ పంచాయతీలలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించి పంచాయతీల కార్యదర్శుల ద్వారా ఎన్నికల ప్రక్రియకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామపంచాయతీలలో ఎన్నికల నిర్వహణ లో భాగంగా రూట్ మ్యాప్ లు పోలింగ్ స్టేషన్ల వద్ద ఏర్పాట్లు ఇతర సదుపాయాలను మండల అధికారులు పరిశీలిస్తున్నారు. సింగరేణి మండలంలో 41 గ్రామపంచాయతీలలో 45 వేల 479 నంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండలంలో 41 గ్రామపంచాయతీలో 21 వేల 925 మంది




పురుషులు 22 వేల 859 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు. మండలంలో ఎన్నికలకు సంబంధించి 356 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయనున్నారు. భాగ్యనగర్ తండా పంచాయతీలో3991 ఓటర్లు, కారేపల్లి గ్రామపంచాయతీ 3827 మంది ఓటర్లు, ఆధారం పంచాయతీలో 2127 మంది ఓటర్లు ఉన్నారు. అదేవిధంగా తాను నగర్ తండా పంచాయతీలో కేవలం 353 మంది ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి పంచాయతీలో 8 నుండి 12 వార్డు మెంబర్లు ఉన్నాయి. భాగ్యనగర్ తండా కారేపల్లి గ్రామపంచాయతీలలో 12 వార్డులు కలవు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నందున గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ప్రారంభమైంది. దీని కనుగుణంగానే ఇటీవల వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఒకరోజు పూర్తిగా అభివృద్ధి పనులు శంకుస్థాపనలు. ప్రారంభోత్సవాలు చేయడంతో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచనప్రాయంగా ఎన్నికలు జరగవచ్చని కార్యకర్తలు నేతలకు సంసిద్ధం గా ఉండాలని సూచించారు. ఇకపోతే టీఆర్ఎస్ తమ పట్టు ఉన్న గ్రామపంచాయతీలో ఈ ఎన్నికల్లో గెలుపు దిశగా గత మూడు నెలల నుండి ఆశావాహ సర్పంచులు తమ ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కోసం అన్ని రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి.

# పంచాయతీల్లో పర్యటించిన ఎమ్మెల్యే కోరం

*టేకులపల్లి, డిసెంబర్ 06 ప్రభాతవార్త:*

టేకులపల్లి మండలంలోని పలు పంచాయతీల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పర్యటించారు. మండలంలోని ఎనిమిది పంచాయతీల్లో రూ. 1.35 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. తూర్పుగూడెం, పెగళ్లపాడు, రాంపురం, పాతతండ, కొత్తతండ (పి) పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపనలు చేశారు. టేకులపల్లి పంచాయతీలోని బ్రహ్మంగారి వీధి, దాసుతండా పంచాయతీలోని లచ్చతండ, గోలియాతండ పంచాయతీలో అంతర్గత రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. కొప్పురాయి పంచాయితీ లక్ష్మీ పురం, బర్లగూడెం పంచాయితిలోని బర్లగూడెం, జంగాలపల్లి గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే




మాట్లాడుతూ గ్రామాల అభివఅద్ధి పనులకు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,గ్రామాలలో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, అంతర్గత రోడ్లు మరియు సైడ్ డ్రైన్ల నిర్మాణం నిరంతరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు తగు ప్రణాళిక సిద్ధం చేశామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు అనంతరం గ్రామస్తుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బర్లగూడెం గ్రామస్తులు ఎన్నో ఏళ్ల కలను నెరవేస్తున్నందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గీత కార్మికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వీటిపై త్వరలోనే పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఎంపీడీ గణేష్ గాంధీ, ఏఈ నవీన్, పంచాయతీల కార్యదర్శులు, నాగమణి, దీప్తి, సందీప్, సంజయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, , ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, ఇస్లావత్ రెడ్యానాయక్, మధు రెడ్డి, రాసమళ్ళ నరసయ్య, చందర్ సింగ్ రాథోడ్, కోరం హన్మంతు, రావూరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గానికి సన్మానం

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా భూక్యా ఈశ్వర్ నాయక్ ఇల్లందు నియోజకవర్గ, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ గణేష్ నాయక్ యువజన కాంగ్రెస్ టేకులపల్లి మండల అధ్యక్షులు గా మూడ్ పవన్ ఆన్లైన్ ద్వారా ఎన్నుకున్న వారిని ఎమ్మెల్యే కోరం కనకయ్య శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... మమ్మల్ని ఎన్నుకోడానికి కృషి చేసిన మిత్రులు, శ్రేయోభిలాషిలు, సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు



తెలిపారు. టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి పాటుపడుతూ, పని చేస్తాం అని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్,జిల్లా మహిళా ఉపాధ్యాయులు మండల రజిని, ,మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, వార్డు మెంబర్లు, మండల నాయకులు భూక్యా చందర్ సింగ్. ఈది గణేష్, పోషాలు, రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్, నర్సింగ్ లక్ష్మయ్య, మధు, బన్సీ, కోటి, విజయ్, మురళి, బికులాల్, సుదీప్, సర్దార్, బానోతు రవి, కోరంహనుమంతు, మధుబాబు, రజియా బేగం, సరిరాం,బొడ్డు అశోక్, శివ, ఉద్దె, రావూరి సతీష్, సునీల్, గోవర్ధన్, కోటి, సురేందర్, వెంకట్, మంగీలాల్, వెంకన్న, , శేఖర్, రాందాస్, కళ్యాణ్, క్రాంతూ, మోహన్, ఇతర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి.

*బోనకల్: ప్రభాతవార్త,,*

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిత్యం సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు అధ్యక్షతన మండల సంఘం సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఆర్ఎంపీ, పిఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను జారీ చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్.. అధికారంల ోకొచ్చిన ఆరు నెలల్లోనే గ్రామీణ వైద్యులకు గుర్తింపు, శిక్షణ ఇవ్వకుండానే దాడులు చేయడం మొదలు పెట్టిందని మండిపడ్డారు. గ్రామీణ వైద్యులు రోగులకు ప్రాథమికంగా చికిత్స అందించి కాపాడుతారే తప్ప వారికి హాని కల్గించా రనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్, ఐఎంఎలు గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు చేస్తూ కేసులు బనాయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉత్తమ వైద్యం చేస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ హస్సేన్, జెడిమూర్తి, కొంగర గోపి, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు యంగల గౌతమ్, వై ప్రీతమ్, ఆకెన పవన్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవచనాలు ఆలకించి నిర్ణయం తీసుకోండి

## సర్వ మానవాళి కోసమే ఏసుక్రీస్తు జననం



*కారేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

దేవుని ప్రవచనాలు ఆలకించి ఏది మంచో ఏది చెడు నిర్ణయాలు తీసుకోవాలని తెలుపుతూసర్వ మానవాళి కోసం జన్మించిన ఏసుక్రీస్తు ప్రపంచానికి చెప్పిన వాక్యం సజీవమైనదని ప్రముఖ వ్యాకోపదేశకులు గుర్రం దేవదాస్ అన్నారు. శుక్రవారం రాత్రి కారేపల్లి లోని విద్వాన్ స్కూల్ మైదానంలో సింగరేణి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాకోపదేశకులు గుర్రం దేవదాసు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు క్రిస్టమస్ను పండుగగా జరుపుకుంటారని అన్నారు దేవుడు పై ప్రేమ నమ్మకం కలిగి ఉండాలని, దేవుని వాక్యం సజీవమైనదని, దేవుని మాటలే బైబిల్ లో రాసిన వచనాల వలే ప్రజలకు చేరుతాయి అన్నారు. ప్రజల మాటల్లో ఆదరణ ఉండదని దేవుని మాటలు వినడం వలన అది మన మనసు లోతుల్లోకి వెళ్లి పరిశీలనా, పరిశోధన చేసి సత్య శీలున్ని చేస్తుందన్నారు. మంచి మాటలు వినకుండా దుష్టుడు నిరంతరం అడ్డుపడుతూనే ఉంటాడని ఏసుక్రీస్తు నమ్ముకున్న వారు ఆ దుష్టుడికి సైతం లొంగకుండా సద్గుణాలు కలిగి ఉంటారన్నారు. ఏసుక్రీస్తు జన్మ కేవలం ఒక్క అంశానికి సంబంధించింది కాదని, యావత్ విశ్వానికి ఏసుక్రీస్తు జననం పండుగలా ఉంటుందన్నారు. ఈ విశ్వాన్ని రక్షించేందుకు రక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించాడన్నారు. ప్రజలందరూ ఏసుక్రీస్తు పట్ల నమ్మకంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు మధు సుధన్ రావు, మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్, కార్యదర్శి విలియం కేరి, పాల్ రాజ్, జాన్ ప్రకాష్, ఏజి స్టీఫెన్ పాల్, జయ రాజు, మోసెస్, బాల కృష్ణ, లాజరస్, ఉదయ్ కిరణ్, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ కు వినతి



*కారేపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి మండల విద్యాధికారి (ఓఐఐ) కి తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కె నరేంద్ర మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 16,17 తేదీలలో ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు 48 గంటల ధర్నాకు పిలుపునిచ్చిందని తెలిపారు. మధ్యాహ్నం భోజనం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, వంట చేయటానికి గ్యాస్ సిలిండర్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా పదివేల వేతనం ఇవ్వాలని, డిమాండ్ చేశారు .అదేవిధంగా కాటన్ చీరలతో కూడిన యూనిఫామ్ ఇవ్వాలని, కనీస వేతనం 18000, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలి డిమాండ్లతో ఈ ధర్నా జరుగుతుందని, తెలిపారు. ధర్నాకు మునుపే ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్నం భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. గత సమ్మెలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మేదరి మంగుతాయి, బీ. స్వరూప, విక్టోరియా, కోటమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# హడావిడి శంకుస్థాపనలు మీవి... అభివృద్ధి చేసేది మేము..

## - పార్టీ ఏదైనా ప్రజా సంక్షేమమే తుమ్మల ధ్యేయం- కల్లూరు మీడియా సమావేశంలో ఎంఎంసి చైర్మన్ నీరజాదేవి





**కల్లూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా సామాన్య ప్రజలను విస్మరించిందని బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా.. ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం మీకు తగునా.. ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిపై ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించుకుంటుంటే ఓర్వలేక అసూయతో ప్రభుత్వంపై బుదర చల్లుతున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన వ్యాఖ్యలపై కల్లూరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలను పూర్తి చేసుకుని ఆరవ గ్యారంటీ ఇందిరమ్మ ఇళ్ళకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలియదా అన్నారు. ప్రభుత్వంలో గత ప్రభుత్వంలో దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని ఇచ్చారా .. పది సంవత్సరాల పాలనలో ఒక్క తెల్ల రేషన్ కార్డు అందించారా.. ఆసరా కోసం ఎదురుచూసిన వితంతువులు, దివ్యాంగులకు భరోసా ఎక్కడ కల్పించారు.. కుటుంబ పోష కోసం వ్యవసాయ కూలీలు కౌలుదారులగా మారితే పదేళ్ళలో వాళ్ళకి ఇచ్చిన గౌరవం అబాసు పాలు చేయడం తప్ప.. డబుల్ బెడ్రూం ఇళ్ళు నాసికరకంగా నిర్మాణాలు చేస్తిరి... ఏడాది తిరక్క ముందే మోకాళ్ళ లోతు నీళ్ళు నిలిచే.. ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అని అన్నారు. ఋుణమాఫీపై ప్రశ్నించే మీకు లెక్కలతో సహా వివరించేందుకు ప్రభుత్వం తరఫున మేము సిద్ధమన్నారు. రెండు లక్షలపైన దాటిన వారికి సాంకేతిక లోపాల కారణంగా కొంత మందికి రాకపోయి ఉండొచ్చు గాని, ఋుణమాఫీ చేయలేదనంట సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారాల వైపు పనిచేస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా ఏ పథకమైనా కార్యకర్తల కోసమే అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవతో నియోజకవర్గంలో 60 రోజుల్లో దాదాపు 130 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అభివృద్ధి జరిగిందో లేదో అప్పుడే విమర్శించండి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కెవిఆర్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పరిమి భరత్, మండల యూత్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటి చైర్మన్ దారా రంగ, భాగం ప్రభాకర్ చౌదరి, మట్టా రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, మర్సకట్ల బాలశౌరి, మచ్చ వెంకటేశ్వరరావు, బత్తుల రాము, యాస శ్రీకాంత్, బైర్ల కాంతారావు, ఎనుముల రాము, ఉబ్బన శ్రీనివాసరావు, బాజి తదితరులు పాల్గొన్నారు.

## రిపేరింగ్ షెడ్డును ప్రారంభించిన సింగరేణి జీఎం



**సత్తుపల్లి డిసెంబర్ 6 ప్రభాత వార్త**

సత్తుపల్లి మండలం కిష్టారం ఓపెన్ కాస్ట్ పరిధిలోని సింగరేణి నిధులతో నిర్మించిన రిపేరింగ్ షెడ్డు కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు శుక్రవారం ప్రారంభించారు కిష్టారంప్రాజెక్టు అధికారి కార్యాలయం సమీపంలో పాతిక లక్షల రూపాయలు నిధులతో నిర్మించిన ఎలక్ట్రికల్ మోటార్స్ సెక్షన్ రిపేరింగ్ షెడ్డు జీఎం సాలెం రాజు ప్రారంభించారు ప్రాజెక్టు పరిధిలోని ఎలక్ట్రికల్ వస్తువులు మోటార్స్ రిపేర్సు చేయించుకోవటానికి ఈ షెడ్డు ఉపయోగపడుతుందని సంస్థ నిర్మాణాలు చేపట్టింది ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు రజాకు ప్రాజెక్ట్ అధికారి ఎంవీ నరసింహారావు ఏ జి ఎం సివిల్ రామకృష్ణ జే వి ఆర్ ప్రాజెక్ట్ అధికారి ప్రహ్లాదు కిష్టారం ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ ఎస్సీ సివిల్ రవికుమార్ సిహెచ్ పి డి జి యం సోమేశ్ కుమార్ ప్రాజెక్టు ఇంజనీర్ రమణ రావు రక్షణ అధికారి సుధీర్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ ఇంజనీర్లు జగదీష్ మాధవరావు యూనియన్ నాయకులు కిషోర్ బాలాజీ వెల్ఫేర్ అధికారి సందీప్ లారీ యజమానుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రావి నాగేశ్వరావు సింగరేణి ఉద్యోగులు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు

## పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



**కొత్తగూడెం, డిసెంటర్ 6 - ప్రభతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో పాత కేసులలోని వారెంట్లు అమలుపరచాలని, లేనియెడల జామీను దారులకు నోటీసుల ద్వారా కోర్టుకు పిలిపించాలని, ముద్దాయిలకు సమన్లు త్వరితగతిన అందజేయాలని పోలీస్ స్టేషన్ల వారీగా సమీక్షించి ఆదేశించారు. చెక్కు బౌన్స్ కేసులలో కూడా వారంట్ల అమలుపరిచే బాధ్యత,నోటీసులు ముద్దాయిలకు అందించే బాధ్యత పోలీసు అధికారుల లేదని గుర్తు చేశారు. గంజాయి కేసులలో వారంట్ లు అమలుపరచాలని లేదా జమీదారులకు నోటీసులు ఇవ్వాలని సూచించారు. గంజాయి కేసులలో వేరే రాష్ట్రంలోని వారికి బెయిల్ మంజూరు చేయకూడదని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులతో కొత్తగూడెం కోర్టులు మణుగూరు ఇల్లందు కోట్లలోని జరుగుచున్న జరగబోయే అదనపు నిర్మాణాల గురించి సమీక్షించి, త్వరితగతిన పూర్తిచేయాలని టెండర్లు ఇవ్వని వారికి త్వరితగతిన టెండర్లు పిలిచి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ బత్తుల రామారావు, మొదటి అదనపు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ. సుచరిత, రెండవ అదనపు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మీ, స్పెషల్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ఏపీపీవోలు ఎన్.లావణ్య, జి.నాగలక్ష్మీ, బి. విశ్వశాంతి, కొత్తగూడెం ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెల్దండి వెంకటేశ్వరరావు, ఐ. నాగేశ్వరరావు, సురేష్, జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి సి సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ యాదవ్, కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్, ఇల్లందు డిఎస్పి చంద్రబాబు, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, ఎక్సైజ్ డిఎస్పి కరంచంద్, ఖమ్మం జిల్లా జైలరు శ్రీధర్, భద్రాచలం స్పెషల్ జైలర్ ఉపేందర్, ఇల్లందు జైలర్ చంద్రశేఖర్, కొత్తగూడెం, పాల్వంచ, యెల్లందు, మణుగూరు,భద్రాచలం డివిజన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు ఏఎస్ఐలు, కోర్ట్ కానిస్టేబుళ్లు కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు

## కార్మిక ప్రాంతంలో అంబేద్కర్ వర్ధంతి



**రుద్రంపూర్, డిసెంటర్ 6 - ప్రభతవార్త:**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వర్ధంతి సివిల్ కొత్తగూడెం ఏరియా కాంట్రాక్టు కార్మికుల సమక్షంలోఅంబేద్కర్ చిత్రపటాముకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యొక్క కార్యక్రమం లో సేవా రత్న అవార్డు గ్రహీత గుడెల్లి యాకయ్య, మాట్లాడుతూ పెదాలపాలిటీ పెన్నిధి దళిత రత్న భారత రత్న రాజ్యాంగ నిరుమాత బడుగు భళాహీనుల కోసం ఎంతో శ్రమించడని చివకి కొవ్వతి లాగా కరిగి పొయ్యాడని తెలియచేసాడు కారేక్ర్యమములో విప్రభాకర్ గిరివిజయ్ ఆడమ్ చిన్న మోహన్ కుమార్ నాగేంద్ర శ్రీనివాస్ శశికాంత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

- సొప్పరి క్రాంతి ఆధ్వర్యంలో...

గౌతమ్ పూర్ అంబేద్కర్ స్టాచు వద్ద సొప్పరి క్రాంతి ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సొప్పరి క్రాంతి మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను గౌరవిస్తూ ముును ముందుకు వారి ఆశయాలను తీసుకువెళ్లాలని అంబేద్కర్ గొప్ప రాజ్యాంగ నిర్మాత అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గట్టు మల్లు, బడే రమేష్, మల్లం అంజయ్య, భోగా సంపత్, స్వప్న, అక్బర్, తాతపూడి అనిల్, కందికట్ల వెంకట్, మహేష్ ,తాతారావు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షను, సీఎంపిఎఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి: సీఐటీయూ

**కొత్తగూడెం టౌన్, డిసెంటర్ 6 - ప్రభతవార్త:**

సింగరేణిలో పనిచేస్తున్న రిటైర్ అయిన కార్మికుల పెన్షను, సీఎం పి ఎఫ్ చెల్లింపులలో తీవ్ర జాప్యమవుతున్నదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం లోని సీఎం పిఎఫ్ కార్యాలయంలో వాటికి సంబంధించిన అనేక సమస్యలు వెంటనే పరిష్కరించాలని మెమోరండంను కొత్తగూడెం రీజియన్సి సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మకు ఇస్తూ రిటైర్డ్ కార్మికులు 11వ వేతన ఒప్పందం ప్రకారం పెరిగిన పెన్షన్ ఏరియర్స్ మరియు కొత్త పెన్షన్ చెల్లింపు, రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్ చెల్లించక పోవడం వల్ల సింగరేణి వ్యాపితంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షులు గాజుల రాజారావు రాష్ట్ర కోశాధికారి వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కల్లూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను కల్లూరు మెయిన్ సెంటర్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కల్లూరు మండల నాయకులు, కల్లూరు, పెనుబల్లి ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ, యువ నాయకులు ఆలకుంట నరసింహారావు, నోట్ కృష్ణారెడ్డి, గుమ్మడిదల ప్రవీణ్, యాసా శ్రీకాంత్, పెద్దబోయిన శ్రీనివాసరావు, రాజబోయిన శ్రీనివాసరావు, బానోత్ చందు నాయక్, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, కనకపూడి జయరాజ్, ఎనుముల రాము, కర్నాటి అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆళ్ళకుంట

**కల్లూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త**



కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆళ్ళకుంట నరసింహారావు ఏకగ్రీవ ఎన్నిక పట్ల కల్లూరు సెంటర్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, నాయకులు ఏనుగు సత్యంబాబు, కాంగ్రెస్ నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, కేక్ కట్ చేఇ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, వేణుగోపాల్‌స్వామి, ఆలయ కమిటి అధ్యక్షులు దారా రంగా, భూక్యా శివకుమార్ నాయక్, నోట్ కృష్ణారెడ్డి, యాసా శ్రీకాంత్, తోట సుబ్బారావు, మట్టా రామకృష్ణ, దామాల రాజు, ఉబ్బన ఏసుబాబు, రాజబోయిన శ్రీనివాసరావు, ఎస్కె. బాజి, మండల యూత్ కార్యదర్శి జోనబోయిన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుశిక్షే

**-భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష విధించడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఇద్దరిపై కేసు నమోదు కేసి భద్రాచలం జ్యుడిషియన్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి ముందు హాజరు పరచగా ఇరువురికి మూడు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని తెలియజేశారు. కావున వాహనదారులు గమనించి మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష సైతం పడుతుందని, పునరావృతం అయితే లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు సంబవించి ఎదురుగా వచ్చే అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారని, దేశంలో ఇలా యేటా లక్షపైనే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పేర్కొన్నారు. కావున వాహనదారులు తమ వెంట సరైన ధృవపత్రాలు ఉంచుకుని వాహనాలు నడపాలని, మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొర్రా సాయిప్రకాష్

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బొర్రా సాయి ప్రకాష్ కొత్తగూడెం టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపొందినారు. యువత అభివృద్దే దేశ అభివృద్ధి అది యువత తోనే సాధ్యమని నమ్మి, రాజకీయలలో నవతరం రావాలన్న ఆశయంతో రాబోయే కాలంలో తెలంగాణా రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం ఉండాలని అందులో భాగంగా, సామాజిక సేవకుడిగా నా అనే వారికి అండగా నిలిచే, వ్యక్తిగా మండల యువత మరియు అన్ని వర్గాల ప్రజలు ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తనవెంట ఉండి ఈ గెలుపులో బొర్రా సాయి ప్రకాష్ కి అభయ హస్తాన్ని ఇచ్చి అందించి అధ్యక్ష పట్టం కట్టారు.. ఈ అవకాశం ఇచ్చి ప్రోత్సహించిన పొంగులేటి శీన్నన కి ,అల్లే మురళి కి, చీకటి కార్తీక్ కి , దేవి ప్రసన్నకి, 18 వార్డు ప్రగతి నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ హైమవతి, మాధవరావు అలానే ప్రతి వార్డు నుంచి సహాయ సహకారాలు అందించిన ఫ్రెండ్స్ కి ఓటు వేసి గెలిపించిన నా అన్న తమ్ముళ్లకు అక్కా చెల్లెళ్ళ కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

# పాఠశాలను సందర్శించిన ఏసీఎంవో



కారేపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నంగలగడ్డ ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఏసీఎమ్ఓ టి రమణయ్య సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను ఉద్దేపస్తకంలోని అంశాలను అడిగి తెలుసుకున్నారు. అందులోని అంశాలను అనర్గళంగా చదవడంతోపాటు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పినందుకు విద్యార్థులను అభినందించారు. అనంతరం మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నామ నాయక్ పరిసరాల పరిశుభ్రత పట్ల తీసుకుంటున్న చర్యల పట్ల సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని దానికి అనుగుణంగా వందరోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందించినట్లు తెలిపారు ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు రాస్తున్నందున దానికి అనుగుణంగా బోధన జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానంలో ఘనంగా శ్రీలక్ష్మీతూమునర్సింహాదాసు జయంతి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు దేవస్థానంలో శుక్రవారం రాజా తూము లక్ష్మీనరసింహాదాసు 234వ జయంతి వేడుకలను దేవస్థానం ఆధ్వర్యంలో తూము లక్ష్మీనరసింహాదాసు కుటుంబసభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తూము లక్ష్మీ నరసింహ దాసు చిత్రపటంతో మేళ తాళాలు వేద పండితుల మంత్రాల నడుమ గిరి ప్రదక్షిణ నిర్వహించారు.పట్టణంలో విస్తా కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న లక్ష్మీ నరసింహ దాసు విగ్రహం వద్ద భక్త రామదాసు విగ్రహం వద్ద పూజలు చేశారు. అనంతరం తూము లక్ష్మీ నరసింహ దాసు పేరిట భద్రాద్రి రామయ్యకు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మాట్లాడుతూ .. భక్త రామదాసు అయిన కంచర్ల గోపన్న నిర్మించిన రామాలయంలో రామయ్యకు సుప్రభాత సేవ నుంచి పవళింపు సేవ వరకు దశవిధ ఉత్సవాలను రూపొందించింది లక్ష్మీ నరసింహ దాసు అని తెలియజేశారు. ఆయన దీనికి అనుగుణంగా కీర్తనలు రచించి వాటిని గానం నాందికి శ్రీకారం చుట్టిన మహనీయుడు అని, భక్త రామదాసు తర్వాత రామయ్య ను అపర భక్తితో కీర్తించింది రాజా తూము లక్ష్మీనరసింహదాసు అని, రామదాసు భద్రాద్రి క్షేత్ర ఆవిష్కరణ అయితే ఉత్సవాలలో భద్రగిరికి మరింత శోభ తీసుకొచ్చారని కొనియాడారు. భద్రాద్రి రాముని సేవ కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా వదిలేసి రామ భక్తితో తరిస్తూ తీర్థయాత్రలు సాగిస్తూ భద్రాచలానికి వచ్చి తన స్నేహితుడైన వరద రామదాసు సాయంతో ఆలయ అభివృద్ధికి నడుం బిగించారని, భక్త రామదాసు తర్వాత రామయ్యను కొలిచిన అంతటి మహా భక్తుడు తూము లక్ష్మీనరసింహాదాసు, అటువంటి మహోన్నత వ్యక్తిని తన జన్మదినం సందర్భంగా కుటుంబసభ్యుల సమక్షంలో స్మరించుకోవడం శుభసందర్భమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 33 జిల్లాలలో రిలే నిరసన దీక్షలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరూ కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నా శిబిరంలో రిలే నిరసన దీక్షలు చేయడం జరిగింది. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే సచివాలయానికి పిలిచి మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి సంవత్సరం అవుతున్న కూడా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ నెల 6, 7, 8 ,9 తేదీల్లో ఈ నాలుగు రోజులు రిలే నిరసన దీక్షలు చేస్తామని, ప్రభుత్వము స్పందించకపోతే 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున తెలియజేస్తున్నాము. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు తక్షణమే బేసిక్ పే అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందు బట్టు, మహిళా అధ్యక్షురాలు తులసి, కార్యనిర్వాహక అధ్యక్షుడు సిద్దు, సలహాదారులు సురేష్ శ్రీరామ్ కోశాధికారి కిషన్, జయ బాబు, విజయ్, దుర్గారావు, పద్మ, భద్రమ్మ ,పార్వతి, అర్జున్ ,కిషన్, భాస్కరరావు సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు... మద్దులపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ...



ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :

దళిత గిరిజనులు, మైనార్టీ వర్గాల ఆత్మబంధువు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి పేదలంతా ఉన్నతంగా జీవించాలని ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారని మాల మహానాడు నాయకులు అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని మాల మహానాడు గ్రామ శాఖ యువత యువకులు గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో యువకులంతా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మాల మహానాడు నాయకులు సప్పిడి ప్రభాకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తన నలుగురు పిల్లలతో పాటు తన కుటుంబాన్ని త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. నిరంతరం శ్రమించి ఒంటిచేత్తో రాజ్యాంగాన్ని పూర్తి చేసిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ కి దక్కుతుందని ఆయన అన్నారు. అనంతరం కొప్పుల చంద్రయ్య, కర్లపుడి వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ ప్రతి దళితుడు అంబేద్కర్ చిత్రపటాన్ని తన దేవుడు గదిలో ఉంచుకొని పూజించాలని భారత రాజ్యాంగాన్ని దైవంతో సమానంగా పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులతో పాటు గ్రామ యువత తుమాటి గురుమూర్తి, సలవాది రాజేష్, రెంటాల ఉపేందర్, సుమాటి ఉపేందర్, కర్లపూడి వెంకటేశ్వర్లు, కోమరబతిని రాములు, కొమరబత్తి లు ఉపేందర్, ఎలక నరసయ్య, సలవాది వెంకటరత్నం, గుడిబండ్ల అబ్రహం, ఎలక లచ్చయ్య, దార్ల ఉపేందర్, కొప్పుల వెంకటేశ్వర్లు, కుమ్మరి లక్ష్మయ్య, కామ సుబ్బారావు, గుత్తికొండ శ్రీనివాసరావు, కొప్పుల కుటుంబరావు, తుమాటి యశ్వంత్, సప్పిడి ఠాగూర్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

*బూర్గంపహాడ్,డిసెంబర్ 6,(ప్రభాతవార్త):*



రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు.బూర్గంపహాడ్ , నాగినేని ప్రోలు రెడ్డి పాలెం లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు రిజర్వేషన్లు కల్పించారని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడిన మహనీయులని అన్నారు . ఆయన రచించిన రాజ్యాంగం వలనే రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని ఆయన ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎం.ఎస్.పి నాయకులు దేపంగి రామచంద్ర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు దేపంగి రమణయ్య , ఐ టి సి ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు మిరియాల నరసింహ రావు, మాజీ ఎంపీటీసీ భూపల్లి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద నాగరాజు, బి ఆర్ఎస్ ఎస్సి సెల్ నాయకులు వలదాసు సాలయ్య , చెక్క నర్సయ్య , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మిరియాల ముసలయ్య ఐపీసీ ఎంఈఎఫ్ నాయకులు చెక్క వెంకటేశ్వర్లు , దేపంగి రామ కృష్ణ, దేపంగి నరసింహ రావు , మహిళా నాయకురాలు బుసిపాక జయ , కార్యకర్తలు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలకు కృషిచేద్దాం

### ఎంపిడివో ఈదయ్య

*చర్ల, డిసెంబర్ ప్రభావివార్త :*

బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహో న్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,అటువంటి మహనీయుని ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీడీవో కనపర్తి ఈదయ్య,టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలను జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాల మహానాడు మండల అధ్యక్షులు రుంజా రాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో కే ఈదయ్య, టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం అనంతరం ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాలలో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబా సాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని అన్నారు. అటువంటి మహనీయుని ఆశయాల కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి టి సురేష్, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమలమర్రి మురళీకృష్ణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మాల మహానాడు నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణారావు,దొడ్డా ప్రభుదాసు, కొంగూరు నరసింహారావు,మోతుకూరి ప్రభాకర్, ఇప్ప ప్రభుదాసు, తోటమల్ల కృష్ణారావు, తోటమల్ల గోపాలరావు, కొంగూరు సత్యనారాయణ, రెక్కల వెంకట్, పొగాకు సత్తిబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితోనే కళాశాలలో విద్యాభివృద్ధి

### ఉత్తమ ఫలితాల సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలి

### విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం ప్రతి ఒక్కరూ

### సహరించాలి కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర

*చర్ల: డిసెంబర్6, ప్రభాతవార్త:*

పట్టణ ప్రాంతాలకు చెందిన కార్పోరేట్ ఇంటర్ మీడియట్ కళాశాలకు ధీటుగా ఏజన్సీ ప్రాంతమైన చర్ల జునియర్ విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు కళాశాల అద్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణ ప్రజలు కృషిచెయ్యాలని జునియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర సూచించారు.ఏజన్సీ ప్రాంతంలోని ఎందరో గిరిజన, నిరుపేద విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యశిస్తున్నారని వారు చదువుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఉదయం కళాశాలకు వచ్చిన విద్యార్థులు సాయంత్రం నాలుగున్న గంటల వరకు ఇక్కడే ఉంటున్నారని మద్యాహ్న సమయంలో భోజనానికి ఇబ్బందులకు గురౌతున్నారని తెలిసిందని సరైన భోజన వసతిలేఖ బయటకు అనేక రకాల చిరుతిళ్లు ఇంటు కళాశాలకు హాజరుతున్నారని మరికొందరు ఆర్థిక స్థోమత కారణంగా పస్తులు ఉండాల్సి న పరిస్థితి నెలకొందన్నారు.పరిక్షల సమయం ఆసన్నమవుతున్న తరుణంలో సరైన పోషన లేఖ అనేక మంది ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు.వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని కళాశాల అద్యాపక బృందం సహకారంతో మూడు నెలలపాటు విద్యార్థులకు మద్యాహ్నం భోజన వసతి కల్పించాలని నిర్ణయించామని తెలిపారు.విద్యార్థుల సౌఖర్యార్థం గ్రామస్తులు పట్టణ ప్రజలు వ్యాపారులు రాజకీయ నాయకులు మేధావులు మీము తలపెట్టిన కార్యక్రమం లో పాలుపంచుకోవాలని కోరారు. కళాశాల అద్యాపక బృందం ఆఫీస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలపై మావోయిస్టుల దాడులు హేయమైనవి

### నక్సల్స్ చేస్తున్న దాడులను ప్రజా సంఘాలు

### ఎందుకు ప్రశ్నించడంలేదు

### హక్కుల సంఘం నేతలకు ప్రభుత్వ నిషేదంలో

### ఉన్న వారికి సంభందం ఏమిటి.. ?

### చర్లలో గిరిజనులు దళితులతో ర్యాలీ

*చర్ల :డిసెంబర్ 06, ప్రభాతవార్త :*

అమాయక ఆదివాసీలు దళితులపై మావోయిస్టులు చేస్తున్న దాడులను నిలిపివేయాలని మానవ హక్కుల సంఘం నేతలకు మావోయిస్టులకు ఉన్న సంభందం ఏమిటి అని గిరిజనులు శుక్రవారం ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.తొలుత జునియర్ కాలేజి గ్రౌండ్ నుండి ప్రారంభం అయిన ర్యాలీ బస్టాండ్ సెంటర్ నుండి పాతచర్ల వరకు సాగింది. అమాయక ఆదివాసీలు అయిన ఉయిక అర్జున్ రమేష్ రాధలను ఆతికిరాతంగా చంపారని మావోయిస్టుల సిద్దాంతం ఏమిటని మావోలు చేస్తున్న అరాచకాలను ప్రజాసంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని గిరిజనులు ప్రదర్శించిన ప్లకార్డుల్లో పేర్కొనిఉంది. గాంధీ బొమ్మ సెంటర్ కొద్దిసేపు నిరసన తెలిపారు.అనంతరం మావోయిస్టుల దిష్టిబొమ్మను దగ్ధంచేసారు.కాగా ఈ ర్యాలీ గిరిజన నాయకులు కమ్యూనిస్టు పార్టీలకు చెందిన కొందరు నేతలు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీను పరిశీలించిన భద్రాచలం ఆర్డీవో

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

ఇటీవల దుమ్ముగూడెం మండలంలో జరిగిన ఎస్ఈఈఈపీసీ సర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీ జరుగుతున్న తీరును భద్రాచలం ఆర్డీవో కే.దామోదర్‌రావు శుక్రవారం పరిశీలించారు. దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం వద్ద డెటా ఎంట్రీ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీవో రామకృష్ణను ఇప్పటి వరకు డేటా ఎంట్రీ జరిగిన తీరు యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజల చూపు టీడీపీ వైపు

### -రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు జయరామ్

*సారపాక, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జయరాం ఉపేంద్ర రాష్ట్రంలో జరుగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు సందర్భంగా నియోజకవర్గ స్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలో పర్యటించారు. సారపాక ప్రధాన కూడలిలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. టీటీడీపీ తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ తాత మాధవిలత రాష్ట్రంలో అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేశారని అభినందించారు. తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనను వ్యతిరేకించి టీడీపీ వైపు చూస్తున్నారని, త్వరలోనే అధికంగా చేరికలు కూడా ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నేత నాగేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ పుల్లయ్య, పినపాక నియోజకవర్గ నాయకులు చందా మధు, యువత కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఏ.శంకర్, ఎం.నాగేశ్వరరావు, విజయలక్ష్మి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పరీక్షలంటే విద్యార్థులో భయం తొలగాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



పరీక్షలంటే విద్యార్థులు భయాందోళనకు గురి కాకుండా ఒత్తిడికి గురికాకుండా ఉండాలని ఇంపాక్ట్ ప్రోగ్రాం నిర్వహకుడు ఇంటూరి భాస్కరరావు తెలిపారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ కే.పీ.డీ వరదరాజు అధ్యక్షతన విద్యార్థిని, విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఇంపాక్ట్ ప్రోగ్రాం నిర్వహకుడు ఇంటూరి భాస్కరరావు పాల్గొని విద్యార్థులతో మాట్లాడుతూ .. విద్యార్థులంటే విద్యార్థులు భయాందోళన చెందకుండా సమర్థవంతంగా పరీక్షల్లో పాల్గొనాలని, ఒత్తిడికి గురికాకుండా ఉండాలని, ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ద్వారాపరీక్షలు రాయడానికి సిద్ధం అవ్వాలని ఆయన తెలిపారు. విద్యార్థులు మానసిక ఆందోళన చెందకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాసరావు, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తెల్లం సీతమ్మ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఇటీవల భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితురాలైన తెల్లం సీతమ్మ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. తెల్లం సీతమ్మ విధుల పట్ల నిబద్ధతతో పనిచేసి పలువురు మన్ననలు పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాలకవర్గ సభ్యులుగా కణితి సమ్మయ్య, ఉబ్బా బాలకృష్ణ, కట్టం వెంకటరమణ, కంగాల నాగయ్య, కారం శివాజీ, కోడె చంటి, కురసం రామచిట్టి, సొందే జోహాన్‌బాబు, కల్లూరి ఆదినారాయణ, సోడె తిరుపతిరావు, తెల్లం భీమరాజు, పీఏసీఎస్ భద్రాచలం చైర్మన్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు బాధ్యతలు చేపట్టారు. వీరికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, పలువురు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.